"BORN FOR GREATER THINGS"

సంపాదక మండలి



ఎం.ఆదిలక్ష్మి దేవి. M.A. B.Ed.



కె.నాగ విజయలక్ష్మి, M.A. B.Ed., M.Phil.



డి. బాల చాముండేశ్వరి, M.A. M.Ed.



పి. రంగనాథ్ బాబు, B.A.(OL), M.A. (Tel) MA. (San), TPT



టి. జోసఫ్ కుమార్, M.A. TPT.



ఎ. వెలాంగిణి రాజు, M.A. B.Ed.



స్వర్ణ మణికంఠ, M.A. B.Ed., T.P.T.



డా॥ దాసరి రమేష్, M.A. B.Ed., Ph.D.,



సి.హెచ్. విజయ్ జోసఫ్, M.A., M.Ed.,

9 789357 592062

బాల సాహిత్యంలో మరొక ఆణిముత్యం

చిన్నారులు...
అమ్మకిచ్చిన తీపి జ్ఞాపకాలు



బాల సాహిత్యంలో మరొక ఆణిముత్యం

చిన్నారులు ...

అమ్మకిచ్చిన

తీపి జ్ఞాపకాలు....!

ప్రధాన సంపాదకులు

డా. రమేష్ దాసరి

చిన్నారులు అమ్మకిచ్చిన తీపి జ్ఞాపకాలు

(వచన కవితా సంకలనం)

ప్రధాన సంపాదకులు

డా. రమేష్ దాసరి

ప్రథమ ముద్రణ: మార్చి 2026

ISBN: 978-93-5759-206-2

వెల: 175/-

ప్రతులకు:

ఏంజల్స్ ప్రచురణలు

H No: 3-79,

ప్రత్తిపాడు, గుంటూరు

ఫోన్: 90106936883

మెయిల్: vipparlasuneethapraizy@gmail.Com

(copy rights @ reserved by the editors)

Thanks to our precious correspondent



REV. FR. DR|| P. ANTONY REDDY, S.J.,

SUPERIOR & CORRESPONDENT

బాలలకు .. బంగారు బాట

కనిపించని దేవుడు కన్నా కనిపెంచిన అమ్మానాన్నలు సృష్టిలో గొప్ప వారవుతారు. కాబట్టి మాతృదేవోభవ పితృదేవోభవ అంటూ సమాజంలో తల్లిదండ్రులకు ప్రథమ స్థానం ఇచ్చారు. అమ్మ ఋణం ఎప్పటికీ తీర్చుకోలేనిది. అమ్మకు అమ్మై పుడితే తప్ప ఆ ఋణం తీర్చుకోలేనిది. అలా జరగడం అసాధ్యమే కాబట్టి అమ్మ ఋణం తీరని బాకీ లాగే మిగిలే ఉంటుంది. అమ్మ అనే పిలుపులో ఉన్న ఆప్యాయతను, అనురాగాన్ని కలిపి అమ్మ అనే రెండు అక్షరాల పదాలలో ఉన్న త్యాగ గుణాన్ని, సహన భావాన్ని సమన్వయ పరిచి అమ్మ పాద పద్మాలకు అక్షరాలతో అభిషేకం చేయడమే అమ్మకు మనమిచ్చే గౌరవార్థం.

ఈ పుస్తకాన్ని చదువుతున్నప్పుడు ఎక్కువ మంది విద్యార్థులు అమ్మ గురించి తమ మనసుల్లో ఉన్న భావాన్ని చిలికి అమృతంగా మలిచి బాధ్యతగా అక్షరాల్లో పొందుపరిచి అమ్మకు మణిహారమాలగా అలంకరించారని నాకు అనిపించింది.

“ఆకలి వేస్తే అమ్మ - అలసిపోతే అమ్మ
భయమేస్తే అమ్మ - బాధ కలిగితే అమ్మ”

ఇలా ప్రతి చోట నాకు అమ్మ కనిపిస్తుందని **మేధా శ్రీ** అనే చిన్నారి తనకు అమ్మతో ఉన్న అనుబంధాన్ని పంచుకుంది. అలాగే **అమృత** అనే మరో విద్యార్థిని మానవ జీవితంలో విశ్వాసం అనేది అణువణువున అల్లుకున్న భగవద్గీత రూపం అని లోతైన భావన వ్యక్తం చేసి, అమ్మ అంటే మన జీవితానికి నమ్మకం ఇచ్చే భరోసా అని గుర్తు చేసుకుంది.

అమ్మ ఊపిరిని బిడ్డకు ప్రాణంగా మలిచి, జీవం పోస్తుందని పసి మనసుకు అందిన లోతైన భావాన్ని అక్షరాలలో ఆవిష్కరించడం ఎంతైనా అభినందనీయం కదా! ఇలా ప్రతి ఒక్కరు అమ్మ గురించి ఊహకందని భావాలను రమణీయంగా చెప్పి, అమ్మతో అనుబంధాన్ని పెంచుకున్నారు. ఈ విధంగా చిన్నారులు 'అమ్మకు ఇచ్చిన తీపి జ్ఞాపకాలు' అనే ఈ పుస్తకంలో ఎక్కువ మంది బాలబాలికలు అమ్మ గురించి, అమ్మ గొప్పదనం గురించి, అక్షర రూపాలను చిగురింపజేసి శాఖలుగా విస్తరింపజేశారు.

కొందరు విద్యార్థులు సామాజిక బాధ్యతతో సమాజంలోని కొన్ని అంశాలపై కవితలను ఆవిష్కరించారు. **మోహిత్** అనే విద్యార్థి –

"ఖాకి దుస్తుల్లో ధైర్యం మెరిసే దీపం
చీకట్లోనూ వెలుగై నిలిచే ఆశాకిరణం
ప్రజల రక్షణే నీ మొదటి ప్రమాణం
ప్రాణాలకైనా వెనకాడని ధైర్యం".. అని రక్షక భటులు సమాజానికి అందించిన సేవను గురించి తెలియజేశాడు.

దీక్షిత్ సిద్దు అనే మరొక విద్యార్థి ఆకలిని తీర్చే రైతు గురించి చెప్తూ

"పొలమే రైతుకు దేవాలయం
పంట పొలమే అతని నైవేద్యం
అందరూ చెప్పాలి రైతుకు సలామ్" అంటూ అన్నం పెట్టే రైతును తలుచుకోవడం మన బాధ్యతను గుర్తు చేసిందని చెప్పాలి.

ఇలా చెప్పుకుంటూ పోతే గురువు యొక్క గొప్పతనం గురించి, ప్రకృతి గురించి, స్నేహం విలువ, కుటుంబం, భరతమాత ఇలా మరెన్నో ఈ పుస్తకంలో చిన్నారుల యొక్క కవితలను ఆవిష్కరించడం అభినందనీయం.

విద్యార్థుల్లో నిగూఢంగా దాగి ఉన్న ప్రతిభను వెతికి తీసేలా తెలుగు ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి, సమాజంలో భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నారు. ఇలాంటి మంచి కవితా సంకలనాలు వెలువరించినందుకు మనస్ఫూర్తిగా తెలుగు విభాగాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.

"చిన్నారులు అమ్మకు ఇచ్చిన తీపి జ్ఞాపకాలు" అనేది మా పాఠశాల నుండి వెలువడిన ద్వితీయ సంకలనం. ఈ పుస్తకంలో 6, 7, మరియు 8వ తరగతి విద్యార్థులు రాసిన కవిత్వం కనిపిస్తుంది.

ఇందులోని వారి తప్పు, ఒప్పులను ఎంచకుండా వారి మనసులో మెదిలిన భావాలను అమ్మపైన, సమాజం పట్ల వారికున్న బాధ్యతను గుర్తించి, పసి హృదయాలను గమనిద్దాం.. వారిని మనస్ఫూర్తిగా ఆశీర్వదిద్దాం.. ఈ పుస్తకాన్ని కూడా ఒకసారి తెరిచి చదివేద్దాం..

రెవ. ఫా. డా. పి. ఆంథోనీ రెడ్డి., ఎస్. జె.
సుపీరియర్ మరియు కరెస్పాండెంట్

Thanks to our precious Principal



REV. FR. DR. SAGAYARAJ MARK, S.J.,

PRINCIPAL

ఆశీస్సులు అందిస్తూ..

అమ్మంటే ఒక అనుబంధం
కాదు ఒక ఆలయం ఒక అనుభూతి ఒక ఆనందం
కనిపించే దైవం నీవేనమ్మ
నీ ఋణం తీర్చుకోలేము అమ్మ
జీవితంలో ఎన్ని, ఎంతటి కష్టాలు వచ్చినా
నాకు ఓదార్పు నీవేనమ్మా

ఓర్పు, సహనం, ధైర్యాన్ని నేర్పించింది నీవేనమ్మ
నా జీవిత బాటలో స్ఫూర్తి ప్రధాత నీవేనమ్మ
నా నిరంతర దాతవు నీవేనమ్మ
నీవే నాకు ఆహారం, పానీయం, బట్టలు ఇచ్చి
ఆదుకున్న దైవం నీవేనమ్మా
నిరంతర సంరక్షణ కల్పించావమ్మా
నాకు కనిపించే త్యాగమూర్తివి నీవేనమ్మా

అమ్మ ఒడి చక్కని బడని
అమ్మ ఒడే సురక్షితమైన ఆశ్రయమనీ
అమ్మ ప్రేమ కన్నా గొప్ప ప్రేమ లేదన్నా
అమ్మ ప్రేమ కన్నా ఏది మిన్న
అమ్మా నీవు సేవల పెన్నిధి - అమ్మ నీవు పావన సన్నిధి

మా చిన్నారులకు మా అభినందనలు. మా చిన్నారుల చిన్ని, చిన్ని ఆశలకు, రాతలకు, గీతలకు, ఊహలకు, ఆలోచనలకు మా ఆశీస్సులు. మా చిన్నారుల రచనలను, కవితలను, తలంపులను, తీర్చిదిద్ది, రూపం సృష్టించిన మా ఉపాధ్యాయులకు వందనాలు.

రెవ. ఫా. డా. సగాయరాజ్ మార్క్, ఎస్. జె.
ప్రిన్సిపాల్

చిన్నారులకు ఆశీస్సులు



డా|| బూసి వెంకటస్వామి,

శాఖాధిపతి, తెలుగు విభాగం

అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి

ప్రభుత్వ కళాశాల

(స్వయంప్రతిపత్తి) పాలకొల్లు,

పశ్చిమ గోదావరి జిల్లా -

534260 .

ప్రియ మిత్రుడు డా|| దాసరి రమేష్, అన్నా..! మా పిల్లలు కవిత్వం రాశారు. ఒక్కసారి చూసి ముందు మాట రాయమంటే అలా ఆ--- కవితలు ఈ తిరగేస్తున్న నాకు నా చిన్న నాటి జీవితాన్ని తరిచి చూస్తున్న ఆనందాన్ని, సంతోషాన్ని గుర్తు చేసింది . నేనెప్పుడూ సభలు, సమావేశాలు, పరిశోధనలు అంటూ తిరిగే నాకు ఒక్కక్షణం ఎక్కడికీ కదలకుండా, వదిలి పెట్టకుండా ఈ కవితల అక్షరాల వెంట పరుగులు పెట్టించాయి. ఒక విధంగా ఆ కవితలో నిగూఢమైన భావనలు నన్ను వెంటాడుతూ నడిపించాయి. బాలబాలికలు రాసిన

కవితలు అల్పాక్షరాలతో అనల్పార్థ భావాలను వెల్లడించేలా సృజనశీలతతో రాయబడ్డాయి. వీళ్ళు రాసిన ప్రతి కవిత ఒక ఆణిముత్యం. తన అనుభూతులను రంగరించి, కవితా సంపుటిగా అక్షరబద్ధం చేసిన విధానం ప్రశంసనీయం.

ఎక్కువగా అమ్మపై అల్లిన కవితా విన్యాసం వారి గళం నుండి ఉబికి వచ్చి కలం అనే కుంచెతో గీసిన చిత్రకారునిలా దృశ్యమానమైంది. ఈ కవితల్లో ప్రతి అక్షరం అమ్మ ప్రేమకు సాక్షాత్కారంగా ప్రతిఫలిస్తున్నాయి.


తల్లి అనగానే ....

చిరిగిన హృదయాన్ని కడిగే మాయల దీపం " అనటంలో ఎంతో లోతైన భావజాలం కన్పిస్తుంది. `చిరిగిన హృదయం' అనే పదబంధం ఈ కవితలో వాడబడిందంటే ఆ చిన్నారి హృదయం తల్లడిల్లిన హృదయ విదారకర సన్నివేశం కళ్ళ ముందు కదిలాడు తుంటుంది . దానిని “వెంటనే తొలగిస్తూ మాయల దీపం అనే పదబంధంతో ఆ చిన్నారి పొందిన ఆనందానుభూతి వ్యక్తం అవుతుంది. ఈ కవితా పంక్తులు ఎన్నో కవితలు రాసిన కవికి గానీ సాధ్యం కావు. కానీ ఇక్కడ ఈ బాల బాలికలు పదునైన భావజాలంతో కవితలు రాశారు. నిజంగా వారిని అభినందించాల్సిందే.

'అసలు దేవతలు, దైవాలు ఉన్నాయో లేదో తెలియదు కానీ, నా కళ్ళ ముందు కనిపించే అసలైన దైవం మా అమ్మే' అనటంలో ఎంత ప్రేమతత్త్వం వ్యక్తమవుతుందో మన ఊహకే వదిలివేస్తున్నారు ఈ చిన్నారులు. ఆమె తన జీవితాన్ని సరిదిద్దే దిక్సూచి అని, ఆమె నిద్రలేని రాత్రులు గడిపి తనను నిద్రపుచ్చుతుం దని తెలియజేయటంలో తల్లి పడుతున్న కష్టాలను కళ్ళకు కట్టినట్లు చిత్రించారు.

ఈ కవితా సంపుటిలోని కవితలు వేటికవే రసగుళికల మాధుర్యాన్ని పంచుతున్నాయి. ఆదేవిధంగా అంబేడ్కర్ మీద, రైతుల మీద, సైనికుల మీద రాసిన కవితలు హృదయాన్ని ద్రవింపజేశాయి. పిల్లలు చిన్న వాళ్లేమో గానీ వారి కవితల్లో లోతైన నిగూఢమైన భావజాలం, ఆలోచనాత్మకంగా, విజ్ఞానదాయకంగా కన్పిస్తున్నాయి. వారి కలం నుండి జాలు వారిన ఈ కవితలు చదువుతుంటే ఎడారిలో ఒయాసిస్ దొరికినంత సంభ్రమంగా ఉంది. ఈ కవితలు నాలో ఏదో తెలియని భావోద్వేగానికి గుర్తు చేస్తున్నాయి. హృదయాలను కదిలించగలిగే కవితలు గదా! నేటి సమాజానికి కావాల్సింది. ఇదిగో ఈ కవితలు ఆ లోటును భర్తీ చేస్తున్నాయి. నిజంగా ప్రతి కవిత చైతన్య దీపికే. అమ్మతనాన్ని కమ్మగా పలికిస్తూ హృదయాంతరాళాలను ఉప్పొంగే విధంగా చేస్తున్నాయి. ఈ కవితలు రాసిన ప్రతి విద్యార్థికీ, వీరిని కవితా

మార్గం వైపు నడిపించి భావి కవులుగా మార్చటానికి విశ్వ ప్రయత్నం చేసి, సమాజ నూతన నిర్మాణానికి తామూ సమిధలుగా మారి, కవితా యజ్ఞం చేస్తున్న గురువులకు, ముఖ్యంగా డా॥ దాసరి రమేష్ కు శుభాశీస్సులు, విద్యార్థినీ విద్యార్థులకు నా ఆశీస్సులు...



డా|| బూసి వెంకటస్వామి

అధ్యాపకులు మరియు

భావవీణ అంతర్జాల సాహిత్య మాస పత్రిక సలహాదారులు

బాల కవులా..? ప్రౌఢ కవులా..?



డా. టి. శివయ్య M.D
ప్రొఫెసర్ & శాఖాధిపతి
కమ్యూనిటీ మెడిసిన్ విభాగం
పింగళి వెంకయ్య ప్రభుత్వ వైద్య
కళాశాల,
మచిలీపట్నం
ప్రవృత్తి: కవి, గేయ రచయిత

ప్రియ పాఠకులారా! లొయోలా పబ్లిక్ పాఠశాలలోని 6, 7, 8 తరగతి విద్యార్థులచే ప్రధానంగా 'అమ్మ' అనే అంశం మీద వ్రాయబడిన ఈ కవితా సంపుటిని పరిశీలనాత్మకంగా చదివినప్పుడు నాకు స్ఫురించిన వివరణను వ్యక్తపరచడానికి సంతోషిస్తున్నాను. అమ్మ అనబడే ఈ మహోన్నతమైన భావనను చిన్న వయసులోనే ఈ పిల్లలు ఎంత లోతుగా అర్థం చేసుకున్నారో అనిపించింది. విద్యార్థులు తమ రచనల్లో అమ్మా నాన్నల పట్ల భావ ప్రకటన, భక్తి, మమకారం, త్యాగం మరియు అనురాగం వంటి లక్షణాలను చాలా చక్కగా వ్యక్తపరిచారు. ఒక విద్యార్థి రాస్తూ "అమ్మ

ప్రేమ సముద్రమంత విశాలమైనది” అని “మహా అగాధమంత లోతైనది” అని వర్ణించారు. మరో విద్యార్థి “అమ్మ ప్రేమకు చదువు, సాంప్రదాయాలు మరియు నాగరికత మొదలైనవి అవసరం లేదని, సహజంగానే జనిస్తుందని అన్నాడు.

శ్రీ గణపతి రాజు శేషగిరిరావు అనే సుప్రసిద్ధ కవి తల్లిని గురించి పద్యం రాస్తూ ‘తల్లి రుణము తీర్చు ధనము లేదు ఇలలో’ అన్నాడు. సినీ గేయ రచయిత సి. నా. రె గారు పాట వ్రాస్తూ ‘అమ్మని మించిన దైవమున్నదా..! ఆత్మను మించి అద్దమున్నదా’ అని అభివర్ణించారు. మరి మన కవి కోకిల గుర్రం జాషువా గారయితే ‘తల్లి ఆలింగానుభూతి ముందు పదివేల స్వర్గాలు వ్యర్థము’ అన్నాడు. మరి జాషువా గారు భరతమాతను గూర్చి కీర్తిస్తూ ‘మాతలకు మాత సకల సంపద్సమేత’ అని మురిసిపోయాడు. నేను కూడా ఈ చిన్నారుల ప్రభావం వల్ల తల్లిని జ్ఞాపకం చేసుకుంటూ రెండు చరణాలు గల చిన్న పాటను మీ ముందు ఉంచాలని ఆశపడుతున్నాను.

పల్లవి: అంతులేని ప్రేమకు అర్థమే అమ్మ
అనంతుడైన దేవునికి ప్రతిరూపం ఆమె
ఆ తల్లికి ఎవరు సాటి ఈ లోకాన
అమ్మ అను బంధమే ఆత్మీయ బంధము

అమ్మ అను పలుకే అత్యంత మధురము

చరణం: అమ్మ పాలు అమృతం పోషకాల సమ్మిళితం

అమ్మ జోల గీతం హాయి గొలుపు సంగీతం

అమ్మంటే సహనం త్యాగానికి నిర్వచనం

మరపురాని జ్ఞాపకం మదిని నిల్చు శాశ్వతం ॥అంతులేని॥

చరణం: ఆది పిలుపు అమ్మరా ఆది గురువు అమ్మేరా

అరుదైన రూపం అపురూప కావ్యం

అమ్మంటే జననం జీవానికి ఆరంభం

నిస్వార్ధపు జీవితం నిరుపమాన ఘన తేజం ॥అంతులేని॥

ఈ పుస్తకంలో చిన్నారులు సరళమైన పదాలతో మరియు భావానికి తగ్గ ఉపమానాలతో అమ్మ ప్రేమను అదేవిధంగా నాన్న ప్రేమను, ఇతర అంశాల గురించి వివరించిన తీరు నిజంగా అభినందనీయం. అయితే కొన్ని చోట్ల వాక్య నిర్మాణంలో చిన్న చిన్న పొరపాట్లు కనిపించినా ఇట్టి భాషా దోషాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా భావానికి, పిల్లల ఊహాశక్తికి, సాహిత్యాభిలాషకు ప్రాధాన్యత నివ్వాలని కోరుకుంటున్నాను.

హుమైరా అనే అమ్మాయి కాలం విలువను చక్కగా వివరించింది. **మాధవి ప్రియ** అమ్మ ప్రేమను ఎంతో హృద్యంగా వర్ణించింది. **మన్మిత ప్రజ్ఞ** తండ్రి ప్రేమను గురించి గొప్పగా వర్ణించే

ప్రయత్నం చేయగా **లితిక** అమ్మ ప్రేమను వేదాలతో పోల్చింది. అదే విధంగా సైనికుల గురించి, రైతు ప్రాధాన్యత గురించి కూడా రాసిన కవితలు చాలా బాగున్నాయి.

"బాలుడు నడవవలసిన త్రోవను వానికి నేర్పుము, వాడు పెద్దవాడైనప్పుడు దాని నుండి తొలగిపోడు" అన్న బైబిల్ వచనం ఆధారంగా చిన్న వయసులోనే పిల్లలను మంచి విషయాలు గురించి అభ్యసింపచేయడం ద్వారా భవిష్యత్తులో వారు గొప్ప ప్రయోజకులుగా ఎదిగి, కుటుంబానికి మరియు దేశానికి తరగని సంపదగా మారే అవకాశాలు మెండుగా ఉంటాయి. మరి ఇట్టి ప్రయత్నానికి పూనుకున్న లొయోలా పబ్లిక్ స్కూల్ తెలుగు ఉపాధ్యాయులు, యువకవి మరియు తెలుగు సాహిత్య పరిశోధకుడు శ్రీ దాసరి రమేష్ గారిని, వారి సహోపాధ్యాయ బృందాన్ని అభినందించకుండా ఉండలేను.


విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి మరియు తెలుగు భాషో ఉన్నతికి వారు చేస్తున్న కృషి అభిలషణీయం మరియు ఆచరణీయం. చివరిగా ఈ కవితలు చిన్నపిల్లలచే వ్రాయబడినవని చిన్న చూపుతో చూడక చిరు హృదయాలు నుండి వెలువడిన ముద్దు ముద్దు మాటలుగాను, పిన్నల నోట పెద్ద మాటలు గాను భావించి ఆదరించవలసిందిగా పాఠకులకు మనవి చేస్తున్నాను.

‘నేటి బాల కవులే రేపటి ప్రౌఢ కవులు’,

నేటి చిరు రచయితలే రేపటి గొప్ప రచయితలు’

అని జ్ఞాపకం చేస్తూ చిన్నారులకు మనః పూర్వక ఆశీర్వాదాలతో నా ఈ సమీక్షను ముగిస్తున్నాను.

ఇట్లు



డా. టి. శివయ్య



చిరు ప్రోత్సాహం – పెద్ద పనికి శ్రీకారం

సాహిత్యం మనసుని వికసింపచేస్తుందని పెద్దల మాట. శాస్త్ర గ్రంధాలు మనిషికి విజ్ఞానాన్ని అందిస్తాయి. సాహిత్యం మనిషిని ఉత్తముడిగా తీర్చిదిద్దుతుంది. విలువలను బోధించే పాఠ్యాంశాలు ఉన్నప్పుడు పిల్లలు చిన్ననాటి నుండే వాటిని అలవరచుకునేందుకు ఆస్కారం ఉంటుంది. చిన్న నాటి నుండే తల్లిదండ్రులు పట్ల ప్రేమ, సమాజం మీద గౌరవం, బాధ్యతలను అలవరచుకోవడం అనేది విద్యార్థులు పాటించాల్సిన విషయం. ఈ ప్రయత్నంలో ఉపాధ్యాయులు పాత్ర చాలా మెండుగా ఉంటుంది.

నేటి కాలంలో విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులు వల్ల నేటి తరానికి తల్లిదండ్రుల విలువ, ఉపాధ్యాయుల విలువ తెలియడం లేదు. అక్కడక్కడా జరుగుతున్న విపరీత పరిణామాలు వారి మధ్య మరింత దూరాన్ని పెంచుతున్నాయి. బంధాలు, బంధుత్వాలు కూడా దెబ్బ తింటున్నాయి. ఇటువంటి తరుణంలో మా పాఠశాల

విద్యార్థులు తల్లిదండ్రులు అనే అంశం మీద ఇతర సామాజిక విషయాల మీద తమ అభిప్రాయాలను కవితల రూపంలో వ్యక్తం చేశారు. మనసులో ఉన్న భావాలే మాటల రూపంలో వస్తాయంటారు. ఇందులో కవితలు రాసిన చిన్నారులు అందరూ 6,7,8 తరగతుల వారే. చిన్న నాడే వారిలో ఇటువంటి అభిప్రాయాలు అలవరచుకోవడం వల్ల అవి వారి మనసులో చిరకాలం ఉండగలుగుతాయని ఒక చిన్న ప్రయత్నం.

అమ్మ అనే అంశం మీద గడచిన కాలంలో మా పాఠశాల నుండి ఒక కవితా సంపుటిని **"అమ్మకు అక్షరాభిషేకం"** పేరుతో ప్రచురించడం జరిగినది. ఇది మరొక ప్రయత్నం. అంతటా ఆంగ్ల మాధ్యమాలు పెరిగిపోతున్న ఈ తరుణంలో నేటి విద్యార్థులకు తెలుగు సాహిత్యం కేవలం ఒక సబ్జెక్టుగా, భారంగా మిగిలిపోతుంది. ప్రతీ విషయాన్ని డబ్బుతో ముడి పెట్టే మనిషికి తెలుగు అధ్యయనం అనేది ఉపయోగం లేని విషయం అని అనిపించవచ్చు. కానీ మనిషి మనిషిగా బ్రతకడానికి, ఇతరులతో కలిసి జీవించడానికి కావలసిన విలువలను అందించి, మానవ సంబంధాలు అభివృద్ధి చెందడానికి తెలుగు సాహిత్య అధ్యయనం చాలా అవసరం. మనుషులు ఒకరితో ఒకరు సఖ్యతగా ఉంటే చాలా సమస్యలు పరిష్కారమవుతాయి.

చిన్న పిల్లలు చేసిన ఈ ప్రయత్నానికి కారణం వారు ఎక్కువగా పుస్తకాలు చదవడం, చదివించడం. సొంతంగా రాయడం నేర్పించడం. వారు రాసిన అభిప్రాయాలను ప్రోత్సహించడం, ప్రశంసించడం వంటి వాటి వల్ల వారు మరింతగా సృజనాత్మకంగా రాయగలుగుతారని నిరూపించడానికి ఇది ఒక ఉదాహరణ. నల్లపాడులోని లొయోలా పబ్లిక్ పాఠశాలలోని తెలుగు ఉపాధ్యాయులు అందరూ ఈ కార్యక్రమంలో చురుకుగా పాలుపంచుకున్నారు. అందరి ప్రోత్సాహం, సహకారం ఇలాంటి ఉత్తమ ప్రతిఫలాలను ఇస్తుంది.

ఈ పుస్తకాన్ని ఆసాంతం చదివి, తమ అభిప్రాయాలను పంచుకున్న డా. బూసి వెంకటస్వామి గారికి, వృత్తికి, ప్రవృత్తికి సంబంధం లేకపోయినా రెండింటికీ న్యాయం చేసే డా. శివయ్య గారికి, పిల్లలు రాసి ఇచ్చిన కవితలను చదివి, ఎంతో సంతోషించి శుభాశీస్సులు ఇచ్చేందుకు అంగీకరించిన మా స్కూల్ కరెస్పాండెంట్ రెవ. డా. ఫా. పోతిరెడ్డి ఆంటోని, ఎస్. జె. గారికి, ప్రిన్సిపాల్ ఫా. సగాయరాజ్ మార్క్, ఎస్. జె. గారికి, తప్పులు సవరణ చేసి, పుస్తక ప్రచురణలో ప్రోత్సాహమిచ్చిన మా ఉపాధ్యాయ మిత్రులకు, విషయం చెప్పిన వెంటనే వెన్ను తట్టి ప్రోత్సహించిన యాజమాన్యానికి అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

పసివాళ్లు రాసిన ఈ కవితలలో పస ఉండదనుకొని చూడడం మానేయక ప్రేమతో ఆదరించి, చదివి ఆనందించగలరని, ఆశీర్వదించగలరని కోరుకుంటున్నాము.

ప్రేమతో

డా. రమేష్ దాసరి

విషయ సూచిక

1. పయనం



మనం పరుగెత్తేది కాళ్ళతో కాదు కాలంతో

అలసటతో నువ్వు ఆగుతావేమో గాని కాలం ఆగదు ..

ఒక్క క్షణం చాలు గెలుపుకైనా ఓటమికైనా

కాలం విలువ తెలిసిన వాడే

ఎప్పటికీ ఓడిపోడు తను గెలవడమే కాక

ఇంకో నలుగురిని కూడా గెలిపిస్తాడు

మనిషికి భక్తి కలిగినప్పుడు

ఆహారం ప్రసాదం అవుతుంది

నీళ్ళు తీర్థమవుతుంది

ఆకలి ఉపవాసం అవుతుంది

సంగీతం కీర్తన అవుతుంది

డబ్బులు ధర్మం అవుతుంది

పని సేవ అవుతుంది

హృదయం దేవాలయం అవుతుంది

ప్రయాణం యాత్ర అవుతుంది

మనిషి మహర్షి అవుతాడు

- హుమైరా, 7F తరగతి

2. అమ్మతో అనుబంధం

ఈ సృష్టిలో అమ్మకన్నా ఎక్కువుగా ప్రేమించే వారు



ఇంకా పుట్ట లేదు పుట్టరు కూడా ఈ లోకంలో

ఎంత మంది గురువులున్నా

అమ్మే మన మొదటి గురువు

అమ్మ మనలని ఒక గాజు బొమ్మల వలె చూసుకుంటుంది

ఎన్ని కోట్లు పెట్టినా దొరకినది అమ్మ ప్రేమ

తన కడుపు మాడ్చుకొని

తన పిల్లల కడుపు నింపుతుంది

ఒక వైపు బాధ్యతను మరొక వైపు బంధాన్ని

సరిసమానంగా మోయగలిగే వ్యక్తి అమ్మ

అలాంటి అమ్మకు నేను ఏమిచ్చి రుణం తీర్చుకోగలను

ఈ లోకంలో ఏ స్వార్ధం కల్మషం లేని ప్రేమని

కేవలం అమ్మ మాత్రమే పంచగలదు

అమ్మ ..! నాకు ఇంకో జన్మ ఉంటే

నీకే మళ్ళీ పుడతానమ్మా

దయ, ప్రేమ, జాలి, త్యాగం

వీటన్నింటికీ నిదర్శనం అమ్మ

అమ్మకు ఎన్ని బాధలున్నా
పైకి నవ్వుతూనే ఉంటుంది
మనం బాధపడకూడదని
తన బాధను దాచుకుంటుంది
మనకు జన్మనిచ్చేంత వరకు
మన భారాన్ని మోసి
ప్రపంచాన్ని మొదట చూపించి
మమతల కోవెలలో కొలువైన దేవత మా అమ్మ
నిజం చెప్పాలంటే
ప్రపంచంలో ప్రేమించడం అనేది అమ్మ తర్వాతే
అందుకే అమ్మ ఐ లవ్ యూ.!

- మాధవి ప్రియ, 7J తరగతి

3. అమ్మ



అమ్మ నాకు మొదటి గురువు మొదటి ప్రేమ

అమ్మ ప్రేమ అంతులేని సముద్రం

లోతెరుగని అగాధం

చిన్నారి జీవితంలో అమ్మ సగ భాగం

అమ్మ ప్రేమ ఎప్పుడు మారదు

చదువు రాని అమ్మ అయినా

పిల్లలకి బుద్ధులు చెప్పగలదు

అనురాగానికి అర్థం అమ్మ

మమకారానికి మూలం అమ్మ

అలసటెరుగని అమృత మూర్తి అమ్మ

సహనానికి తీరం అమ్మ

నిస్వార్థమైన ప్రేమకు

నిలువెత్తు రూపం అమ్మ

త్యాగానికి ప్రతిరూపం అమ్మ

అప్యాయతకి ఆలవాలం అమ్మ

నా ఆశలకు ఆయువు నింపేది అమ్మ

నా ఉహలకు ఊపిరి పోసిది అమ్మ

నా జీవితంలో మరచిపోలేని ప్రేమ అమ్మ ప్రేమ
మనం మంచి చేస్తే మెచ్చుకునేది అమ్మ
తప్పు చేస్తే కోప్పడేది అమ్మ
అంతేనా..!
ఆకలి వేస్తే అమ్మ - అలిసిపోతే అమ్మ
భయమేస్తే అమ్మ – బాధ కలిగితే అమ్మ
ఇలా ప్రతీ చోట నాకు అమ్మే కనిపిస్తుంది
ప్రతి పనిలోను అమ్మే
అందుకే నా మనసంతా అమ్మే
నన్ను ముందుకి నడిపిస్తున్న అమ్మకు
నేనేమివ్వగలను?
నా హృదయాన్ని పరిచిన ఈ కవిత
ప్రేమతో మా అమ్మకు!

- మేధా శ్రీ, 7J తరగతి

4. **తల్లికి అర్థం తెలిసిన మనసు**



తల్లి అనగానే ముద్దుగా ఉన్న చిరునవ్వు

చెదరిన హృదయాన్ని కడిగే మాయల దీపం

అవును, ఆమె ఒక దేవత మన జీవితంలో

విశ్వాసం అల్లుకున్న ఆ భగవద్గీత రూపం

అమ్మ చేతిలో అన్నం పరమాన్నమౌతుంది

ఆమె పలుకులు వెన్నెలై పరవశిస్తాయి

ఆమె కోపం పక్కన పెట్టిన అల్లరి మాత్రమే

ఆమె ప్రేమ దివ్యమైన దేవాలయ కాంతి

వారానికో రోజు పూజించే దేవుడికన్నా

తల్లి ప్రేమ ముందు తలవంచుతాం ప్రతిరోజు

అమ్మ ఓ ప్రేమ తేజం

ఆమె చూపు అనుబంధం..

నగు మోముతో నవ్వించే నీవే నా దైవం

నడక నేర్పిన తొలి గురువు నీవే

నీ చేతి వంట మనోహరం..

నీ ముద్దు మాట మధురం

- అమృత, 7J తరగతి

5. అమ్మ



అమ్మ అని పిలిచిన శబ్దం

మనసును తాకే ముద్దులొలికే రూపం

ఆనందానికి ఆద్యం – దుఃఖానికి ఓదార్పు

ఆమె హృదయం దైవాల మందిరం!

వేల బాధలు తన గుండెలలో దాచుకుని

మన నవ్వు కోసం నిద్రలేని రాత్రులు గడిపేది అమ్మ

మన ముందే నిలిచె వెన్నెలై వెలిగిన

మన జీవితానికి మార్గం చూపేది అమ్మ

తిన్నానని చూసి తృప్తి పడేది అమ్మ

తల వాల్చినపుడే నిద్రపుచ్చే మమకారం

చిన్న చిన్న ఆశలకు పెద్ద పెద్ద ఆశయాలకు

చిరునవ్వే ఆమెకు బహుమానం

మాటలు తక్కువ మనసు మాత్రం ఎక్కువ

ఆమె ప్రేమకు కొలమానం లేదు

తల్లి మన జీవితానికి తొలి గురువు

ఆమె చూపే బాటే జీవితమనే పాఠశాల

అమ్మ... నీవు దేవత కాదు

కానీ నీవు దేవతలకంటే మిన్నవు!

నీ క్షమ, నీ ప్రేమ, నీ త్యాగమే..

ఈ లోకాన్ని నిలబెడుతున్నది.. ఇదే వాస్తవం!

- నేహా చక్రవర్తి, 7J తరగతి

6. వేద రూపం



అమ్మా.. నీ గొంతు విన్నప్పుడే
వేదాలు వినినట్టు
నీ స్పర్శ తగిలినప్పుడే
పరమాత్మ చేరినట్టు
నీ ముద్దు మాటలే
నాకు మంత్రాలుగా మాలైనట్టు
నీ చెమట బిందువులే
నాకు గంగా స్నానమైనట్టు
నీవు లేని లోకం... భగవంతుడే లేనట్టు
నీ చేతి భోజనం ... ప్రసాదముతో సమానమే
నీవు వేసిన అడుగు ... భూమికి ఆశీర్వాదం
నీ చూపే నాకు పరమ దేవుని దర్శనం!
నీవు చేసే పూజలో నాకు గాలి సుగంధం
నీ దీవెనలే నాకు మోదం
నీవే నా దేవత అని భగవంతుని అడిగేను

డి. రితిక, 7J తరగతి

7. నిజమైన స్వర్గం



అమ్మ అనేది ప్రేమకు రూపం

ఆమె సాన్నిహిత్యంలో మనం భద్రంగా ఉంటాం

అమ్మ స్వరం శాంతికి ప్రతీక

ఆమె చేతి వంట కడుపు నింపే అమృతం

అమ్మ ప్రేమ ఎటువంటి స్వార్థం లేకుండా ఉంటుంది

పిల్లలకు కలిగే కష్టం ఆమెకు నిద్ర లేని రాత్రులను తెస్తుంది

ఆమె చూపే శ్రద్ధకు తోడు ఉండే ఓర్పు అపారమైనది

అమ్మ అనేది ఈ భూమిపై దేవతల మనుష్య రూపం

ఆమె మాటలు మన జీవితానికి దిశ చూపుతాయి

అమ్మ అడుగులు మన జీవనానికి మార్గాన్ని చూపుతాయి

ఆమె ఆశీస్సులు జీవితంలో విజయం తీసుకువస్తాయి

ఆమె కోపం కూడా మన మంచి కోసమే

పిల్లలకు కలిగే విజయం ఆమె కళ్ళల్లో ఆనందం

అమె కాళ్ళ దగ్గరే నిజమైన స్వర్గం ఉంటుంది

అమ్మ ప్రేమను ఇలా మాటల్లో చెప్పడం అసాధ్యం

- జె. అఖిల్ సంజయ్, 7J తరగతి

8. నీ ఒడిలో బొమ్మని



అమ్మా! నవ మాసాలు మోసావు

నీ ఊపిరి నాకు ప్రాణంగా పోశావు

నీ గుండెల్లో పెట్టి కాపాడావు

నాలో మెదిలే ప్రతీ హృదయ స్పందన

నాకోసం నువ్వు పడే ఆరాటాన్ని గుర్తుచేస్తున్నాయి

మమకారమనే గోరు ముద్దలో

ప్రేమ అనే నెయ్యి వేసి

నువ్వు పెట్టిన ప్రతి గోరు ముద్ద

నాకు నీ ప్రేమను గుర్తుచేస్తుంది

చల్లని వెన్నెలను పంచే ఆ చందమామ

నీ తియ్యని ఆప్యాయతని గుర్తుచేస్తుంది.

ఝుమ్మని పాడే ఆ తుమ్మెద

తన్మయత్వంతో నాట్యం చేసే మయూరి

అమ్మ జోల పాటని గుర్తు చేస్తున్నాయి

ఎంత బాధనైనా మరిపించె నీ చల్లని ఒడి

నా హృదయంలో పొంగే ప్రేమ ...

అమ్మా ప్రపంచంలో నీకు ఏమి ఇవ్వగలను

మళ్లీ నీ ఒడిలో బొమ్మలా జన్మించడం తప్ప

- బి. షాలిని సాయి, 7J తరగతి

9. గుణపాఠాలు



అమ్మ మనకు జన్మనిచ్చిన మొదటి గురువు
అమ్మ మమకారానికి హద్దులు లేవు
అమ్మ మంచి చెబుతుంది
చెడు మన దరికి చేరనీయదు
అమ్మ మన మేలు కోరుతుంది
మనల్ని నవమాసాలు మోసి, కని పెంచేది అమ్మ
మనకు ఏది మంచిదో, ఏది చెడో నేర్పేది అమ్మ
అమ్మ అడిగింది వద్దనక ఇస్తుంది
అమ్మను మించిన దైవం లేదు
అమ్మ తరువాతే దేవుడైన, గురువైన
అమ్మ నేర్పించే మాటలు
జీవితానికి మంచి గుణపాఠాలు

- టి. సుధీర్ పాల్, 7J తరగతి

10.నాన్న



నన్ను మీరు.. ఎంత పైకి ఎగరేసినా

భయపడను ఎందుకో తెలుసా??

క్రిందికి చూసే సరికి కిందపడకుండా..

పట్టుకునేది నా నాన్నే కాబట్టి

నాకు తండ్రివైనా, స్నేహమైనా నువ్వే కదా...!

చిరునవ్వులాంటి నీ స్నేహం నాకు దేవుడిచ్చిన వరం

నీ ప్రేమ అంతులేనిది అతీతమైనది ... స్వార్ధం లేనిది...

నీ స్నేహం నాకు ఎప్పటికీ ఇలాగే ఉండాలని ఆశిస్తూ..

ఎప్పటికీ నిను మరచిపోలేని

నీ నేస్తం

- మన్మిత ప్రజ్ఞ, 8C తరగతి

11.అనురాగానికి అర్థం



రాత రాస్తాడు బ్రహ్మ

దేవుడిస్తాడు జన్మ

కంటికి రెప్పలా కాపాడుతుంది అమ్మ

అమ్మ కన్నా నాకు ఎవరు మిన్న?

కనిపించని ఆ దేవుడి కన్నా ...

కనిపించే అమ్మే నాకు మిన్న

నీ మీద ప్రేమ మాత్రం తగ్గదు అమ్మ

ఏది ఏమైనా...

అమ్మ నమ్మకం

నాకు ధైర్యాన్ని ఇచ్చి గెలిపిస్తుంది ...

అనురాగానికి అర్థం అమ్మ ...

మమకారానికి అర్థం అమ్మ...

సహనానికి తీరం అమ్మ ..

దేవుడు పంపిన నిలువెత్తు రూపం అమ్మ ...

అమ్మని ప్రేమించటం గొప్ప కాదు ..

అమ్మ నా మీద చూపించే ప్రేమను పూజించాలి ...!!

- జి. వీక్షిత, 7J తరగతి

12. అలక్ష్యం చేయకు



అమ్మకేం తెలుసని.. కొందరంటారు

అందుకు నేనంటాను..!

నిన్ను అడగకుండానే

నవ మాసాలు మోసి కనడం

నిన్ను అడగకుండానే

నీ యోగ క్షేమం చూడటం

అమ్మలోని గొప్పదనమని గ్రహించు

అమ్మ నీ మీద చూపించిన ప్రేమను ...పూజించు .. !!

అమ్మ రూపం

కోవెలలో దేవతకు ప్రతిరూపం

బిడ్డ సంతోషం కోసం చేసేను త్యాగం

మనకు అమ్మ దేవుడిచ్చిన పెద్ద వరం

స్వార్ధమే లేని మమకారం

అన్ని బంధాలలోకి గొప్ప బంధం

నిన్ను కనిపెంచిన మమకారం

ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేని ఋణం

అటువంటి అమ్మని

చెయ్యకూడదు అలక్ష్యం

- పి. చేతన్ కుమార్, 7J తరగతి

13.అమ్మ చాలా మంచిది



మా అమ్మ చాలా మంచిది

నా తప్పుల్ని తన మీద వేసుకుంటుంది

నా కోసం ఉదయమే లేచి

వంట పనులు చేస్తుంది

చదువు నేర్పుతుంది

నా పనులను చక్కగా చేస్తుంది

మన మంచి కోరుతుంది

నా తప్పును మందలిస్తుంది

మనలను గొప్ప స్థాయికి నడిపిస్తుంది

మనం ప్రయోజకులమవ్వాలని కోరుకుంటుంది

- డి. శివ మణికంఠ, 7J తరగతి

14.అమృతమయి



అమ్మ అమృతమయి

కంటికి రెప్పలా కాపాడుతుంటుంది

కనిపించని ఆ దేవుడి కన్నా

కనిపించే నువ్వే నాకు మిన్న

నీ మీద తగ్గదు ప్రేమ

అమృతం లాంటి ప్రేమను పంచేది అమ్మ

ఆప్యాయత, అనురాగాలను పంచేది అమ్మ

గుడి లేని దైవం అమ్మ

పూజ చేయని ప్రతిమ అమ్మ

కల్మషం లేని ప్రేమ అమ్మ

అమృతం కన్నా తియ్యనైన పలుకు అమ్మ

అమితమైన ప్రేమ అమ్మ

అంతులేని ప్రేమ అమ్మ

అలుపెరుగని ఓర్పు అమ్మ

అమృతమయి అమ్మ

- వర్షిణి,7j తరగతి

15.**అమ్మ కోసం**



మా అమ్మ అంటే నాకు ఇష్టం

మా అమ్మ నా కోసం పడింది ఎంతో కష్టం

నన్ను ఎంతో బాగా చూస్తుంది

అనునిత్యం నన్ను రక్షిస్తుంది

అమ్మ మీద ఉన్న ప్రేమను వర్ణించలేనిది

అమ్మను నేను కూడా అంతే ప్రేమగా చూసుకుంటాను

అమ్మకు అన్ని పనులలో సాయం చేస్తాను

అమ్మను కంటికి రెప్పలా కాపాడుకుంటాను

- టి. హేమంత్,7 వ తరగతి

16.అమ్మ ప్రేమ



అమ్మ నీ ప్రేమలో నేను తేలిపోతాను

నీ చల్లని చూపులో నేను సేదతీరుతాను..

నీ హృదయం నాకు స్వర్గం

నీ కౌగిలి నాకు ఆనందం

నీ పాదాలు నాకు పవిత్రం

నీ చిరునవ్వు నాకు వెలుగు

నీ ప్రేమ నాకు జీవం

నీ కన్నులు నాకు కల్పవృక్షం

నీ హస్తం నాకు శాంతి

నీ గుండె నాకు స్వర్గధామం

నీ ప్రేమలో నేను స్వేచ్ఛగా ఉంటాను

నీ కృప నాకు శాశ్వతం

నీ ప్రేమ నాకు సర్వం

- వై. చరణ్,7I తరగతి

17.అమ్మ అనే పేరు



అమ్మ అనే పేరు పిలుస్తుంటే

ఎంత హాయిగా ఉంటుందంటే

అమ్మ ఒడిలో సేద తీరుతున్నంత హాయి

అమ్మ ప్రేమ చాలా గొప్పది

ఆ గొప్పదనం వర్ణణాతీతం

మనం ఈ భూమిని చూడాలంటే

అమ్మ నరకం అనుభవించాలి

ఎంత కష్టమైనా సరే

నీ కోసం నాకోసం

స్వర్గంగా భావిస్తుంది మన కోసం

మనం తప్పుడు మార్గంలోకి వెళ్ళకుండా

చెడు అలవాట్లు నేర్చుకోకుండా

అమ్మ మనకు మంచి నేర్పుతుంది

- కె. వెంకట సాయి, 7 వ తరగతి

18.అమృతం



ఈ ప్రపంచంలో అమ్మ అనే పదం కన్నా
విలువైన పదం మరొకటి లేదు
మన చరిత్రలో మనం పుట్టుక ముందు
మన గురించి ఆలోచించేది
అమ్మ ప్రేమ ఒక్కటే
అమ్మను మించిన దైవం లేదు
అమ్మ ప్రేమను మించిన అమృతం లేదు
నాకు మాటలు నేర్పుతూ
తను కూడా నాలాగే
నాకర్థమయ్యే రీతిలో మాట్లాడుతుంది
నా రేపటి భవిష్యత్తు కోసం
నిరంతరం శ్రమిస్తుంది
అమ్మకు ఆశయాలు ఎన్ని ఉన్నా

నా సంతోషమే తన గమ్యం

అమ్మ ప్రేమ కన్నా గొప్పదైన ప్రేమ

మన జీవితంలో మరొకటి ఉండదు

ఆమె జీవితంలో ప్రతి క్షణం

మన గెలుపు కోసం

మనలోని పోరాడే బలం అమ్మ

- వర్షిత్ రాజ్, 7 వ తరగతి

19.కమ్మని తలపు



నోటికి అందే ముద్ద - అమ్మ

మనసుకి శాంతి - అమ్మ

నిలువని పలుకే - అమ్మ

కమ్మని తలపే - అమ్మ

వెచ్చని ఒడి - అమ్మ

నమ్మిన బంధం - అమ్మ

సృష్టికి మూలం - అమ్మ

ఈ జగమంతా – అమ్మ

- పి. వివేకానంద రెడ్డి, 7 వ తరగతి

20.దేవత



అమ్మ అంటే ఒక దేవత

మనలని నవ మాసాలు మోసి

మనలని పుట్టిస్తుంది

మనలని ఆడించి, అన్నం తినిపించి

బడికి పంపిస్తుంది

మనకి ఏది ఇష్టమో వాటిని కొనిపిస్తుంది

మనకు బాగోకపోతే

కంటికి రెప్పలా కాపాడుతుంది

అందుకే మా అమ్మ అంటే

నాకు చాలా ఇష్టం

మాటల్లో చెప్పలేనంత ఇష్టం

అమ్మ మాటలు విని

మనం మాటలు నేర్చుకుంటాం

నన్ను ఎప్పుడూ సంతోషంగా ఉంచడానికి

తన ప్రాణమైనా ఇస్తుంది

అమ్మ చాలా గొప్పది

ఎన్నో తెలివితేటలను పంచుతుంది

మా అమ్మ నాకు సర్వస్వం

అమ్మ ఆదరించే గురువు

బాల్య దశలో ఎన్నో సేవలు చేసింది

అమ్మ నా మీద ఎంతో ప్రేమ చూపుతుంది

- చెన్న కేశవ రెడ్డి, 7 వ తరగతి

21.గోరు ముద్దలు



అమ్మ ప్రేమ చాలా ఉన్నతమైనది

అమ్మ మనకు చిన్నప్పుడే అన్నీ నేర్పించింది

గోరు ముద్దులు తినిపించింది

కావలసిన సౌకర్యాలు తెచ్చి పెట్టింది

మన కోసం చాలా చేసింది

చదువు నేర్పించింది

నడకను, నడతను నేర్పించింది

అమ్మ చిరునవ్వు ఎంతో అందంగా ఉంటుంది

ఏడిస్తే ఓదారుస్తుంది

ఏ కష్టం రాకుండా చూసుకుంటుంది

- రోహిత్ విగ్నేష్, 7వ తరగతి

22.అమ్మ బంధం



అన్ని పిలుపుల కన్నా

అమ్మ అనే పిలుపు మిన్న

పిల్లలకి సమస్య రాక ముందే

దాన్ని ఎదుర్కొనేందుకు

ముందుగానే సిద్ధమవుతుంది

ఎక్కడా దొరకని ఆప్యాయం

అమ్మ దగ్గర మాత్రమే దొరుకుతుంది

ఎన్ని సముద్రాలు దాటిన

ఎన్ని ఖండాలు తిరిగినా మారనిది

అమ్మ ప్రేమ

అన్ని బంధాల కన్నా

తల్లి బంధం గొప్పది

- చేగు యశ్వంత్, 7వ తరగతి

23.ప్రేమకు రూపము



అమ్మ, అమ్మ ! మా అమ్మ

మంచి మనసు కలిగిన అమ్మ

అందరి కోసం పొద్దున్నే లేస్తావు

రుచికరమైన వంటలు చేస్తావు

నువ్వు ఎంత అలసి ఉన్నా

నిన్ను చూసుకోవడానికి నేను ఉన్నా

మమ్మల్ని నవమాసాలు మోశావు

నీ రెక్కల క్రింద కాచి కాపాడావు

రోజు గోరు ముద్దలు తినిపిస్తావు

నిద్రకు ముందు లాలి పాటలు వినిపిస్తావు..

అమ్మే నా దైవము

అమ్మే నా ప్రేమకు రూపము

- పి. ప్రజ్ఞ జన్నత్, 7 వ తరగతి

24. ఇంద్రధనుస్సు



ఇంద్రధనస్సు ఆకాశంలో వెలిసింది

రంగులతో అలంకరించబడింది

ఎరుపు, నారింజ, పసుపు, ఆకుపచ్చ, నీలం,

కాంతి పుట్టించే రంగులు

అందమైన వక్ర రేఖలు

ఆకాశంలో ఒక అద్భుతం

వర్షం వెలిసినందుకు చిహ్నం

ఆకాశం రంగులతో ఆడుకుంటూ

మనసులకు ఆనందం ఇస్తుంది

చూసేవారి మనసును దోచుకుంటుంది

వంతెనై భూమిని ఆకాశాన్ని కలుపుతుంది

అందరికీ ఆనందాన్ని ఇస్తుంది

- పి. ప్రజ్ఞ జన్నత్, 7 వ తరగతి

25.అమ్మ ఋణం

ఊహ తెలిశాక



మనం మన నోటితో పలికే మొదటి మాట అమ్మ

మన జీవితానికి కారణం అమ్మ

మనకి మాటలు నేర్పించేది అమ్మ

వెన్నెలను చూపిస్తూ గోరు ముద్దలు తినిపిస్తుంది అమ్మ

ఈ భూమి మీద మొదటి గురువు అంటే అమ్మ

మనం తప్పు చేస్తే శిక్షిస్తుంది

ఆలా చేయకూడదని హెచ్చరిస్తుంది

మన తప్పులను సరిదిద్దుతంది

మన బాగు కోసం ఎంతో శ్రమిస్తుంది

మనకు చదువును నేర్పిస్తుంది

కుటుంబంలో మన బాధను అర్ధం చేసుకునే

ఏకైన వ్యక్తి అమ్మ

అలాంటి అమ్మకు నేను ఒక కొడుకుగా

ఏమి ఇవ్వగలను?

- కె. హేమంత్ శ్రీసాయి, 7 వ తరగతి

26.అమ్మ అంటే



అమ్మంటే ..

ఆప్యాయత, అనురాగాలకు ప్రతిరూపం

అమ్మ మన మొదటి గురువు

అమ్మ మన తొలి పరిచయం

నా బాధ, కష్టం పంచుకున్న మొదటి స్నేహం అమ్మ

నా బాధలోనే కాదు

నా సంతోషంలో కూడా

నా తోడు ఉన్నది అమ్మ

మన కోసం ఎన్నో కష్టాలను ఓర్చి

త్యాగాలు చేసింది అమ్మ కల్మషం లేని ప్రేమ అమ్మ

మన గెలుపు ఓటమిలో

వెన్ను తట్టి నడిపించేది అమ్మ

నన్ను నన్నుగా ప్రేమించేది అమ్మ

ప్రేమకు మరో పేరు అమ్మ

అమృతము కన్న తీయనైన పిలుపు అమ్మ

అమ్మ చల్లని ఒడిలో మొదలైనది నా జన్మ

నాగుండె పలికే ప్రతీ పలుకు అమ్మ

మాటలో చెప్పలేని అనుబంధం అమ్మ

అందుకే

అమ్మా నీకు నా పాదాభివందనాలు...!

- సూరే నిఖిలేష్, 7 వ తరగతి

27.అంతు లేని సముద్రం

అమ్మ మొదటి గురువు

అమ్మ మొదటి దైవం

మనం పలికే మొదటి పదం అమ్మ

మనం చూసే మొదటి మనిషి అమ్మ

మనం మంచి పని చేస్తే పొగిడేది

మనం తప్పు చేస్తే సరిదిద్దేది అమ్మ

మనం బాధలో ఉన్నప్పుడు ఓదార్చేది అమ్మ

మనకి ఆరోగ్యం క్షీణిస్తే పట్టించుకునేది అమ్మ

మనకి ఏమైనా అయితే బాధపడేది అమ్మ

మనకి మంచి అలవాటులు నేర్పేది అమ్మ

అమ్మ ప్రేమ అంతులేని సముద్రం

నాకు అమ్మ అంటే ఎంతో ఇష్టం

అందుకే ఈ కవిత

మా అమ్మకు అంకితం

- కె. వర్షిత, 7 వ తరగతి

28.అమ్మ



నేను ఏమి అడిగినా ఇస్తుంది

నా సర్వస్వం తనే అనిపిస్తుంది

అమ్మ అన్ని నేర్పిస్తుంది

నా అల్లరిని భరిస్తుంది

తప్పు చేస్తే కోప్పడుతుంది

నేను బాధపడితే గారం చేస్తుంది

మంచి చెడుల తారతమ్యం తెలియజేస్తుంది

తప్పుదారిలో వెళ్లకుండా కాపాడుతుంది

అనుక్షణం నాకు తోడుగా ఉంటుంది

ఎప్పుడు నా గురించే ఆలోచిస్తూ ఉంటుంది

చీకట్లో వెలుగు చూపించే దీపం లాంటిది అమ్మ

\- ఆర్. ఆర్. సి. వెస్లీ, 7 వ తరగతి

29.అమ్మ .. కవచం



మనలను జాగ్రత్తగా చూసుకుంటుంది

మనకు తోడుగా ఉంటుంది

మన కడుపు నింపుతుంది

మనకు రక్షణ కవచం లాంటిది

నిరంతరం శ్రమించే శ్రమజీవి

రాత్రి, పగలు కష్టపడుతుంది

అందుకే అమ్మ దైవంతో సమానం

అమ్మ ప్రేమ తెలియనివారికన్నా

నేను ఎంతో మిన్న

- ఎల్. షణ్ముఖ్, 7 వ తరగతి

30.అమ్మ



లోకమంతా చీకటైన వేళ వెన్నెల పంచేది అమ్మ

అమృతమూర్తివి, ఆప్యాయతలు పంచేది అమ్మ

అడుగడుగన తోడుంటూనే ఆప్యాయంగా నవ్వేది

కష్టాలన్ని కరిగిపోయేలా కాచేది అమ్మ

నవ్వుతూ బ్రతుకుని నేర్పేది అమ్మ

అమ్మ ప్రేమకు సరితూగేది ఏది లేదు

అమ్మ బడిలో సేద తీరే మనసు

అమ్మంటే అంతులేని అనురాగం

అమ్మ మాట అమృతధార,

అనుక్షణం మధరం ఆమె పలుకులు

కంటికి రెప్పలా కాచేది అమ్మ

అమ్మ ప్రేమను వర్ణించతరమా!

అమ్మ లేని జీవితం నాకంతా శూన్యం

అమ్మని మించిన దైవం లేదు

అమ్మంటే భక్తి, ప్రేమ, ఆప్యాయతలు అమ్మ దీవెనలు

అమ్మ మనసెప్పుడూ స్వచ్ఛం మధురం

- ఎం. సాయి హర్ష, 7 వ తరగతి

31.జన్మనిచ్చిన దైవం



అనురాగానికి మారు పేరు అమ్మ
అమ్మ ప్రేమ అమూల్యమైనది
అమ్మలేని జీవితం ఊహించలేము
అమ్మ లోకానికి వెలుగు
అమ్మమాట అమృతం లాంటిది
అమ్మ చూపించే ఆప్యాయత ఎప్పటికి మరువలేనిది
అమ్మ కష్టాన్ని చూసి మనం ఎదగాలి
అమ్మ దీవెనలు ఎల్లప్పుడూ మనకు రక్షణ కవచాలు
అమ్మ ఆశీస్సులతోనే ముందుకు సాగాలి మనం
అమ్మ ప్రేమను వర్ణించడానికి చాలవు మాటలు
అమ్మ అడుగుజాడల్లో నడవాలి
అమ్మ మనకు దైవంగా ఉండాలి
అమ్మను ఎల్లప్పుడూ గౌరవించాలి
అమ్మకు ఎప్పుడూ ఋణ పడి ఉంటాము

- పి. పార్థు, 7 వ తరగతి

32.అమ్మ.. సాహసి



అమ్మ, అన్న పిలుపు చాలదా?

మన జన్మ తరించడనికి

అమ్మ తలపు చాలదా?

మన జీవితం ఫలించడానికి

తొలిరోజు నుండి నవమాసాల వరకు

తనకడుపును మన కాలితో తన్నినా

మనతోనే తన సహవాసం

మనల్ని కనడానికి పురిటినొప్పులతో చేస్తుంది సాహసం

భరించలేని నొప్పిని

ఒడలు బడలికను సైతం మరిచి

బయట పడ్డ మన రూపాన్ని

చిరునవ్వుతో ముద్దాడేది అమ్మ

తొలిముద్దు పెట్టి ఆనందించి

తొలి దెబ్బకు విలపించి

తొలి గెలుపులో మురిసి

తొలి ఓటమికి వెన్నుతట్టి

తొలి అడుగు నుండి

జీవిత చరమాంకం దాకా

మనల్ని వీడిపోని రక్షా కవచం అమ్మ

తొలి గురువైనా, తొలి నేస్తమైనా

బిడ్డకి మార్గదర్శి అమ్మ

కూతురికైనా, కొడుకుకైనా

నిరంతరం అందుబాటులో ఉండే దేవత అమ్మ

పిలిచేలోపే పలికే దేవత

ఏమిచ్చి తీర్చాలి ఆమె. రుణాన్ని!

పుస్తకంలో అచ్చువేయాలా ఆమె త్యాగాల్ని?

తన కంట్లో కన్నీటి చుక్కను ఐతే చాలు కదా!

మా అమ్మ పేరు రాజ్యలక్ష్మి

మా అమ్మకి మంచి బిడ్డ అవ్వడం

నేను తీర్చుకునే ఋణం

- ఎస్. సాత్విక, 7వ తరగతి

33. నా సైన్యం



చిన్నపుడు గోరు ముద్దలు తినిపించింది అమ్మ

తను నా పైన చూపించింది ఎంతో ప్రేమ

చలివేస్తే కప్పింది కంబలి

నాకోసం జోల పాట పాడింది

తన పేరు అలంకారం పిల్లలికి

నాకు మొదటి గురువయ్యింది నా తల్లి

నాకు నేర్పించింది అక్షరాల పాట

అమ్మ అనే మాట ఎంత పవిత్రమైనదో

అంతే పవిత్రమైన పద్ధతులు నేర్పించింది

నేనే తనకు స్నేహితురాలిని

మారుస్తుంది మా మనసుని

తనే నా బలం, ధైర్యం, నా సైన్యం

- కె. చిత్రాక్షి, 7I తరగతి

34. నాన్న



నాన్న అనే పదం....

ఎంతో అద్భుతం

నా కోసం వచ్చాడు

నా అవసరాలు తీర్చాడు

మా నాన్నే నా ధైర్యం

నాకు ఎంతో ఇష్టం

నాకు ఇచ్చాడు చదువు

నేర్పించాడు సభ్యత

ఋణపడి ఉంటాను జీవితమంతా..!

- కె. చిత్రాక్షి, 7l తరగతి

35.అమ్మ... గురువు



మా అమ్మ అంటే నాకు చాలా ఇష్టం

నా కోసం అన్ని పనులు చేస్తుంది

నాకు అన్ని మంచి అలవాట్లు నేర్పిస్తుంది

నాకు నచ్చిన వంటలు చేసి పెడుతుంది

అన్ని విషయాలలో సలహాలు ఇస్తుంది

చదువు విషయంలో సహాయం చేస్తుంది

పడకునేటప్పుడు మంచి కథలు చెప్తుంది

ఏ తప్పుచేసినా క్షమిస్తుంది

అమ్మ ప్రేమను మాటలలో వివరించలేనిది

అమ్మ ఉంటేనే ఇల్లు కళకళలాడతుంది

అమ్మ ప్రేమకు ఎవరు సాటి?

మనం బాగుండాలని దేవుడిని ప్రార్థిస్తుంది

- అరణి సునయన, 7 వ తరగతి

36.జీవం



అమ్మ నీ కనులు నా జీవితానికి వెలుగు

అమ్మా నీ చేతులు నా హృదయానికి ఆధారం

నీ ప్రేమ నా ఆత్మకు జీవం

నీ చిరునవ్వు నా జీవితానికి పూలబాట

నీవు లేని నా జీవితం అంతా శూన్యం

నీవే నాకు దేవత నాకు ప్రాణం

నీ కన్నీటితో నువ్వు నాకు ఇచ్చిన జన్మ

నీ ఆశీస్సులతో నాకు దిద్దిన భవిష్యత్తు

అమ్మ మరువను నిన్ను ఎప్పటికీ

- పి. స్వరూప్, 7 వ తరగతి

37.ప్రేమ తత్వం



అమ్మ లేనిదే జగతి లేదు

అమ్మ లేనిదే ప్రగతి లేదు

నా జీవితానికి అర్థం లేదు

నేను ఏడుస్తున్నప్పుడు

అమ్మ సంతోషించే క్షణం ఏదైనా ఉందంటే

అది నేను పుట్టిన క్షణం మాత్రమే

కానీ తన బిడ్డను చూసిన వెంటనే

ఆ బాధ మొత్తం మరచిపోతుంది

అదే అమ్మ తత్వం

ప్రేమ తత్వం

లోకంలో మన తొలిప్రేమ అమ్మ

తొలి నమ్మకం అమ్మ

మన సంతోషమే తన సంతోషం

మన బాధ తనకు బాధ

తన కోసం ఏమి ఆశించక

బిడ్డ క్షేమమే చూసుకుంటుంది

మనకు తగిలే దెబ్బలు

ఆమె హృదయానికి బాధలు

అమ్మ ప్రేమను కొలవలేము

ఏ దేశమైనా సంస్కృతులు మారవచ్చు

తల్లి ప్రేమ మారదు

తల్లి గొప్పదనం క్షీణించదు

ఆమె ఆశ మన ఎదుగుదల

మన సుఖమయ జీవితం ఆమెకు ఆనందం

- ఎన్. శాన్విత్ తేజ, 7 వ తరగతి

38.బాధలు మరిపించే శక్తి.. అమ్మ



అమ్మ అనేది మాట కాదు

మనసున నిండిన భావం

ప్రేమ యొక్క రూపం

నిత్యం నిస్వార్ధంగా నవ్వే ముఖం

చిరునవ్వుతో బాధలు మరిపించే శక్తి

పలికితే ఓ పాటలా ఉంటుంది

పట్టు పడితే పరవశమై పోతుంది

చల్లని నీడై మమ్మల్ని కాపాడుతుంది

కన్నీళ్లు వస్తే

తుడిచే చల్లని చెయ్యివుతుంది

నిద్ర లేని రాత్రులు నా కొరకే

ఆశలన్నీ నా భవిష్యత్తు కోసం

ఆమె ఆశీర్వాదం నా వెన్ను తట్టగా

ప్రతీ అడుగులో వెలుగులు నింపుతుంది

అమ్మ ఓ దేవత

వేరే పూజలెందుకు, ఆలయాలు ఎందుకు?

తను ఎన్నో ఒత్తిడులను భరిస్తూ

మన జీవితాన్ని సుఖమయం చేయడం ఆమె ధ్యేయం

- బి. ధీరజ, 7 వ తరగతి

39. రమేష్ సార్



జ్ఞానదీపమై వెలిగే దీప్తి మీరే

మార్గదర్శకుడై నిలిచే దీక్ష మీరే

తరగతి గదిలో వెలిసే వెలుగులై

తరతరాల విద్యార్థుల మనసులలో నిలిచే రూపమై

మాటల్లో మాధుర్యం - బోధనలో బలం

శ్రమలో శిఖరం - సహనమే సౌరభం

విద్యార్థుల భవిష్యత్తు మీ చేతి కలం

ప్రతి హృదయంలో నిలిచెను గురు గౌరవం

జ్ఞానమే విత్తనం సేవే మీ పథం

రమేశ్ సార్ మీరు నిజమైన మహనీయులు

- బి. ధీరజ, 7 వ తరగతి

40. మిత్రమా..! ఓ నా మిత్రమా..!



6thనా చిన్ననాటి మిత్రమా

నాలో సగ ప్రాణమా

నిన్ను ప్రతి నిమిషం చూడాలని ఉంది

నీతోనే చిరకాలం ఉండాలని ఉంది

నీతో ఉంటే ఆ సంతోషమే వేరుగా ఉంటుంది

ఒక నాన్న లాగా భరోసా ఇచ్చి

ఇంకా ఒక అమ్మ లాగా ప్రేమ, ధైర్యాన్నిచ్చి

నా జీవితానికి ఒక స్ఫూర్తిగా నిలిచి

నేను చేసిన తప్పులను భరించి

నాతో ప్రతీ క్షణం తోడుగా నిలిచి

మన మధ్య ఎన్ని సార్లు గొడవలు వచ్చినా

నువ్వు నా జీవితానికి ఒక అందమైన జ్ఞాపకం

నిజమైన స్నేహానికి సాక్షం మన ఇద్దరం

ఈ నా కవిత నీకే అంకితం మిత్రమా..!

- ఎస్.నక్షత్ర,6I తరగతి

41.మా అమ్మ



మా అమ్మ..... పేరు హారిక

నాకు చాలా ఇష్టం

నా కోసం ఉదయమే లేచి

పనులెన్నో చేస్తుంది

విలువలు ఎన్నో నేర్పింది

రుచికరమైన వంటలు చేస్తుంది

అందరిని ఆనందంగా ఉంచుతుంది

ఆమె నాకు మొదటి గురువు

నా చదువు విషయంలో

సహాయం చేస్తుంది

పడుకునే ముందు మంచి కథలు చెప్తుంది

నా జీవితంలో ముఖ్యమైన వ్యక్తి

అమ్మను నేను చాలా ప్రేమిస్తాను

- పవన్ ప్రీతమ్, 7I తరగతి

42.అమ్మ ప్రేమ



పాఠాలు నేర్పే మొదటి గురువు అమ్మ

ఆమె ఒడిలోనే ప్రపంచం శాంతంగా అని పిస్తుంది

అమ్మ పిలిస్తే ఆనందం

మేము అమ్మను చాలా ఇష్టపడతాం

అమె నవ్వు కోసం ఎదురు చూస్తాం

మా అమ్మ నా లోకం

ప్రతి అడుగులో తోడు

నవ్వుతూ నన్ను చూసుకుంటుంది

కష్టాలను తీరుస్తుంది

ఆమె చేతి వంట రుచి

మరెక్కడా దొరకదు

ఆమె అక్కున చేర్చుకుంటే

భయాలన్నీ మాయం

అమ్మ చెప్పే కథలు

నాకు లోకాన్ని పరిచయం చేస్తాయి

ఆమె నేర్పే పాఠాలు జీవితానికి దారి చూపిస్తాయి

- కె.బబ్సి, 7I తరగతి

43.అమ్మా .. సలామ్!



ఈ ప్రపంచంలో అమ్మ అనే పదం కన్నా
విలువైన పదం మరొకటి లేదు
అమ్మను మించిన దైవం లేదు
అమృతం లాంటి ప్రేమను పంచేది అమ్మ
నాకు మాటలు నేర్పుతూ చదువు నేర్పుతూ
నా రేపటి భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తుంది
అమ్మ ప్రేమ కన్నా గొప్పదైన ప్రేమ
జీవితంలో మరొకటి ఉండదు
ప్రతి క్షణం నా విజయం కోసం పోరాడే బలమే అమ్మ
ఆకలి వేసినప్పుడు అమ్మ చేతి వంట
బాధగా ఉన్నప్పుడు అమ్మ చేతి స్పర్శ
పిల్లలుగా అల్లరి చేసినప్పుడు ఆమె చీర కొంగు
మాకు రక్షణ స్థావరాలు
అమ్మా నీకు సలాం..

- షేక్. అశ్వక్ అయాన్, 7I తరగతి

44.అమ్మ



మనకు జన్మనిచ్చింది

మనకు నడక నేర్పించింది

మనకు మొదటి గురువు అయింది

మంచి చెడులు నేర్పుతుంది

తన రక్తాన్ని పాలుగా మారుస్తుంది

మన ఆకలి తీరుస్తుంది

ఆమె చేతులు

ఎన్నో దానధర్మాలకు నిలయాలు

ఆమె చూపు మనకు దీవెనలు

ఆమె ప్రేమ వెలకట్టలేనిది

ఆమె లేని నా జీవితం వ్యర్థం

- టి. లోకేష్ రెడ్డి, 7 వ తరగతి

45. పోలీస్



ఖాకీ దుస్తుల్లో ధైర్యం మెరిసే దీపం
చీకటిలోనూ వెలుగై నిలిచే ఆశాకిరణం
ప్రజల రక్షణేనీ మొదటి ప్రమాణం
ప్రాణాలకైనా వెనుకాడని ధైర్యం

న్యాయం కోసం నడిచే నిబద్ధత
భయం తొలగించే భరోసా
కష్టకాలంలో కాపాడే కవచం
అశాంతిలో శాంతిని నాటే శక్తి

నిద్రలేని రాత్రులే నీ త్యాగ గాథలు
కుటుంబాన్ని దూరం పెట్టి
సమాజానికి చేరువ చేసిన వీరుడు
ప్రతి పౌరుడి కంట నీపై గౌరవం
నియమమే నీ మార్గం నిజాయితీ నీ ఆయుధం
ప్రమాదంలో ముందుండే పరాక్రమం
సమాజానికి స్ఫూర్తి,
సురక్షకు ప్రతీక నువ్వే.

- మోహిద్, 7J తరగతి

46. తల్లిదండ్రులు



కనిపెంచిన తల్లి

కష్టపడే తండ్రి

ఇద్దరూ దైవ సమానులే..!

ప్రాణం పోసి జీవింప చేస్తారు

అమ్మ ప్రేమ ఒక వరమైతే

నాన్న భరోసా కొండంత

నా కోసం ఎంతో చేసారు

ఆ రుణం నా బ్రతుకు కాలమంతా తీరిపోదు

నవ మాసాలు మోసి, కని

తన రక్తాన్ని చిందించింది అమ్మ

నన్ను నడిపించి నా బాటకు వెలుగువయ్యావు నాన్న

నాకోసం, నా భవిష్యత్తుకోసం

నీ ఆయుష్షునే త్యాగం చేసావు

నా జీవితమంతా రుణపడి ఉంటా

నా జీవితానికి పునాది మీరే సుమా!

- బి. శ్యాన్ శ్రీ, 7 వ తరగతి

47. వానా కాలం



ఆకాశం నిండా నల్లటి మబ్బులు

మెరుస్తున్న మెరుపులు

ఉరుముతున్న ఉరుములు

తొలకరి వాన చినుకులు

భూమిని తాకగానే

పరిమళించింది మట్టి వాసన

చినుకులు శబ్దం చేస్తు పడగానే

చెట్టుకు ఉండే ఆకులు

చక్కగా నవ్వుతూ ఊగుతుంటే

కాగిత పడవలతో పిల్లలు ఆడుకుంటుంటే

వాన మీద అమ్మమ్మ పాటలు పాడుతుంటే

స్కూలుకి సెలవిస్తారని పిల్లలు ఎదురుచూస్తుంటే

సెలవిచ్చిన క్షణం మది నిండా ఆనందం

చక్కగా టీవీలో కార్టూన్లు చూసుకుంటూ

అమ్మ చేసిన బజ్జీలు తింటూ

అమ్మ నాన్నకు తెలియకుండా

వానలో కేరింతలు కొడుతూ

వాళ్ళకి తెలిశాక అమ్మ వేసే కేకలు

నాన్న వేసే దెబ్బలు అన్నీ గుర్తున్నాయి

తలుచుకుంటేనే ఆనందం పొంగుకొస్తుంది

మనసు పులకరిస్తుంది

- కె. నవ్య, 7 వ తరగతి

48. ఓ మిత్రమా..!



మిత్రమా.. ఓ నా మిత్రమా

నా చిన్ననాటి మిత్రమా

నాలో సగ ప్రాణమా

నిన్ను ప్రతి నిమిషం చూడాలని ఉంది

నీతోనే చిరకాలం ఉండాలని ఉంది

నీతో ఉంటే ఆ సంతోషమే వేరుగా ఉంటుంది

నాన్న లాగా భరోసా ఇచ్చి

అమ్మ లాగా ప్రేమ, ధైర్యాన్నిచ్చి

నా జీవితానికి ఒక స్ఫూర్తిగా నిలిచి

నేను చేసిన తప్పులను భరించి

నాతో ప్రతీ క్షణం తోడుగా నిలిచి

మన మధ్య ఎన్ని సార్లు గొడవలు వచ్చినా

నువ్వు నా జీవితానికి ఒక అందమైన జ్ఞాపకం

నిజమైన స్నేహానికి సాక్ష్యం మన ఇద్దరం

ఈ నా కవిత నీకే అంకితం మిత్రమా..!

- ఎస్. నక్షత్ర, 8H తరగతి

49. శీతాకాలం



శీతాకాలం వచ్చింది చలి దుప్పటి కప్పింది

పొగమంచు కురిసింది సూర్యడుని దాచింది

చల్లగాలి వీస్తుంది, గులాబీల సుగంధం పూస్తుంది

శీతాకాలం అందం, నిత్యం మనతో ఉండాలి

అగ్గిపెట్టెలు కాలుస్తాం, చలి మంటలు వేస్తాం

వేడి వేడి కాఫీ, టీలు తాగుతాము

శీతాకాలం పూల పూత, శీతాకాలపు పచ్చని పంటలు

జీవితంలో వెన్నెలలు, స్వచ్ఛమైన ఆశలు

శీతాకాలం అందం,శీతాకాలం జీవితం

జీవితాన్ని నింపే అమృత నెలలు

- ఆర్. శ్రీవల్లి,8H తరగతి

50. శాంతి సముద్రం



అమ్మ ప్రేమకు ప్రతిరూపం

అమె నవ్వు ఇంటికి వెలుగు రూపం

మొదటి మాట నేర్పిన గురువు

మొదటి అడుగు నడిపిన దేవుడు

తన కన్నీటి వెనుక దాచిన ధైర్యం

మన కోసం చేసిన ప్రతీ త్యాగం

ఆమె ఒడిలో శాంతి సముద్రం

ఆమె మాటల్లో మధుర సంగీతం

మన బాధలన్ని తనవిగా మోసే హృదయం

మన విజయమే తనకు పండుగ సంబరం

అలసట తెలియని సేవా స్వభావం

అపారమైన ఆప్యాయత భావం

లోకమంతా దూరమైనా

అమ్మ ప్రేమ మాత్రం ఎప్పుడూ దగ్గరగా ఉంటుంది

- కె. పూర్ణ సాయి,7j తరగతి

51. న్యాయానికి దీప స్తంభం



నా తండ్రి ఒక న్యాయవాది

ఆయన పని చాలా బాధ్యతతో కూడుకున్నది

న్యాయం కోసం పోరాటం

ఆయనకు ఎంతో ఇష్టం

తన మాటల్లో ధైర్యం చేష్టల్లో నిజాయితీ

వాదనలో ఆత్మవిశ్వాసం మెండుగా కనిపిస్తాయి

చాలా మందికి ఆయనంటే గౌరవం

కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేయడం

సమస్యతో వస్తే ధైర్యమివ్వడం

ఎదుటివారి మాటలను ఓపికగా వినడం

న్యాయమైన సలహాలు ఇవ్వడం ఆయన నైజం

నిజం మీద నమ్మకం మెండుగా కలిగిన వ్యక్తి

కుటుంబానికి ప్రాధాన్యతనిస్తారు

నా చదువు విషయంలో ఎంతో ప్రోత్సహిస్తారు

మంచి మనిషిగా ఎదగాలని హితవు చెప్తారు

అందుకే నా తండ్రి నాకు ఆదర్శం

- జి. పాల్ స్టీఫెన్, 7j తరగతి

52. రైతు



రైతు దేశానికి వెన్నెముక

ఇది ఎదురులేని మాట

నిరంతరం కష్టపడి

మన ఆకలి తీర్చేది అన్నదాత

ఎండనక వాననక పొలంలో శ్రమించి

పాడి పంటలు పండించి

దేశ ఆర్థిక వ్యవస్థకు భరోసా ఇచ్చి

ఆహార భద్రతకు పునాదిగా నిలుస్తున్నాడు

కష్ట నష్టాలకోర్చి ఆహారాన్ని అందిస్తాడు

ప్రకృతితో పోరాడి పంట పండిస్తాడు

దేశ పురోగతిలో భాగమవుతాడు

పొలమే రైతుకు దేవాలయం

పంట ఫలమే అతని నైవేద్యం

అందరూ చెప్పాలి రైతుకు సలాం

- కె. దీక్షిత్ సిద్ధు, 7 j తరగతి

53. గురువు గొప్పతనం



అక్షర రూపమై జ్ఞానాన్ని పెంచేవాడు

చీకటిని దులిపేసి వెలుగును చూపేవాడు

అజ్ఞానాన్ని పోగొట్టి జ్ఞానాన్ని పెంచేవాడు

సన్మార్గంలో నడిపే బాటసారి గురువు

తప్పులను ఎత్తి చూపి ఓర్పుని నేర్పేవాడు

ఓపికతో శ్రద్ధగా విద్యను అందించేవాడు

ఓటమిలో వెన్నుతట్టి గెలుపును చూపే వాడు

ఉన్నతమైన భవిష్యత్తుకు పునాది వేసేవాడు

మంచి చెడులు విచక్షణను నేర్పేవాడు

క్రమశికణతో జీవితాన్ని నడిపేవాడు

ఆదర్శాల బాటలో పయనించేలా చేసేవాడు

గురువు అంటే జ్ఞానానికి పర్యాయపదం

నిరంతర కృషి, ప్రేమతో తీర్చిదిద్దే శిల్పి

విద్యార్థి ప్రగతిలో వెలుగులు నింపే దీపం

అటువంటి గురువుకు వందనం, అభివందనం!

- కె. ధన్యంత్, 7 j తరగతి

54. నాన్న ప్రేమ నీడ



నాన్న చేతిలో నా చిన్న చేయి

అది నా జీవనానికి పెద్ద బలమైనది

నవ్వు తక్కువ, మాటలు తక్కువ

కాని ప్రేమ మాత్రం ఎంతో ఎక్కువ

నడక నేర్పిన మొదటి గురువు

పడిపోతే లేపే నిజమైన దేవుడు

తన కష్టాన్ని ఎప్పుడు చెప్పడు

మన సంతోషం కోసం మాత్రమే బ్రతుకుతాడు

నాన్న ప్రేమ ఒక మాట కాదు, మన జీవనానికి ఆధారం

- ఎం. హాసిని, 6i తరగతి

55. అమర వీరుడు - దేశ సైనికుడు



కంటికి రెప్పలా కాపాడే కర్మయోగివి నీవు
దేశ సరిహద్దును రక్షించే కంచుకోటవు నీవు
మంచు కొండల్లో మండుతున్న అగ్నిపర్వతానివి
మృత్యువుని సైతం ఎదిరించిన వీర శిఖరానివి
కన్న తల్లి ప్రేమని, కట్టుకున్న సతి మమకారాన్ని
కన్న బిడ్డల పిలుపుని ...
గుండెల్లోనే దాచుకొని
దేశమే నా ఇల్లు ... ప్రజలే నా ప్రాణమని
శత్రువుపై ఉరికిన సింహానివి
శత్రువు గురి చూసిన వేళ
గుండెను ఎదురొడ్డి నేలకొరిగినా...
జాతి గుండెల్లో నిత్యం జీవించే అమరవీరుడివి
నీవు విడిచిన శ్వాస ..
ఈ గాలిలో దేశభక్తిని నింపుతుంది
నీవు చిందిన రక్తం..

త్రివర్ణ పతాకమై సగర్వంగా ఎగురుతోంది

నీ త్యాగానికి మరణం లేదు..

నీ వీరత్వానికి ముగింపు లేదు

నీవు అస్తమించలేదు..

ధృవతారవై మాకు దిశానిర్దేశం చేస్తున్నావు

వందనం .. నీ త్యాగానికి శతకోటి వందనం!

- పి. పల్లవి, 7 j తరగతి

56.ఉపాధ్యాయుడు



ఉపాధ్యాయుడు మన గురువు

తల్లిదండ్రుల తర్వాత తండ్రి అంతటివాడు

మనలను కంటికి రెప్పలా కాపాడుతాడు

చేసిన తప్పులను సరిదిద్దుతాడు

తప్పటడుగులు వేయకుండా కాపాడుతాడు

సహాయం చేస్తాడు

ఉపాధ్యాయుడు మన తొలి మెట్టు

అందుకే సంతోషంగా జరుపుకోవాలి

ఉపాధ్యాయ దినోత్సవం

నిరంతరం ఉంచాలి గురువు పట్ల గౌరవం

వారి జీవితం మన భవిష్యత్తు కోసం

గుర్తుంచుకో గురువుని

చూపించు అభిమానాన్ని

చేయాలి నిరంతరం గురు పాదాభివందనం

- కె. షణ్ముఖ సాయి, 7 j తరగతి

57. గురువు



గురువు బోధనలు

మన జీవితానికి వెలుగు

గురువు మనకు దైవ సమానుడు

గురువు మనకు ఆపద్బాంధవుడు

జ్ఞానాన్ని అందించే వాడు

గురువు మనకు దేవుడు

మన జీవితాన్ని మారుస్తాడు

మనసులోని మాలిన్యం తొలగించే వాడు

మన గురువు మనకు స్ఫూర్తి

జీవితంలో ముందుకు నడిపించాడు

గురువు మనకు శక్తి

గురువు ఆశీస్సులు మనకు అండ

గురువు పాదాలే మనకు శరణ్యం

- ఎస్ నిషాంత్, 8H

58.మహిళా దినోత్సవం



మహిళలకు ఒక ప్రత్యేక రోజు

మహిళలల్లో అమ్మ రూపం వేరు

ఆమె చిరునవ్వు ఇంటికి వెలుగు

ఆమె మాటల్లో ధైర్యపు జిలుగు

అక్కగా తోడు నిలుస్తుంది

చెల్లిగా ఆనందం పంచుతుంది

గురువుగా మార్గం చూపిస్తుంది

స్నేహితురాలిగా మనసు గెలుచుకుంటుంది

ఆమె శక్తి అపారమైనది

ఆమె గౌరవం మన కర్తవ్యం

మహిళలందరికీ వందనం

వారి సేవలకు శుభాభివందనం

- ఎస్. కిషోర్, 8H తరగతి

59. అమ్మ (మీమ్స్)



అమ్మ చేత వంట
గుడిలో మోగే గంట

అమ్మ పెట్టే వాత
కోకిల పాడే పాట

ఇంట్లో తిరిగే దోమ
తగ్గదు అమ్మ ప్రేమ

- జి.సూర్య,8H తరగతి

60. ప్రకృతి



గలగల పారే పంట కాలువలు

మిలమిల మేరిసే నక్షత్రాలు

అందమైన పూల తోటలు

హాయి గొలిపే చల్లని గాలులు

చిగురు తొడిగే చెట్లు

అక్కడక్కడ వినిపించే కోయిల పాటలు

వేడిని చల్లార్చే తొలకరి వానలు

పరిమళించే మట్టి వాసనలు

ఎన్నెన్నో అందాలు ఎన్నెన్నో అద్భుతాలు

మన కోసం ప్రకృతి ప్రసాదించిన వరాలు

మనిషి కోరికలు

అవుతున్నాయి ప్రకృతి వినాశకాలు

- కె. హన్షిత, 7j తరగతి

61. రైతు



రైతే రాజన్నారు

రైతు లేనిదే రాజ్యం లేదన్నారు

'రైతే దేశానికి వెన్నముక అన్నారు

రైతే అన్నదాతన్నారు

దేశ ప్రగతికి మూలం రైతన్నారు

జై కిసాన్ అన్నారు

కాని ఏమున్నది లాభం

ప్రస్తుత రైతు పరిస్థితి మరీ దారుణం

ప్రకృతి ప్రకోపానికి విల విల లాడుతూ

కరువు కాటకాల కోరల్లో చిక్కకొని

అధికారుల నిర్లక్ష్యానికి గురవుతూ

అధిక వడ్డీ రేట్లతో సతమతమైపోతు

కల్తీ పురుగు మందులు

నకిలి విత్తనాలతో

పంట నష్టాన్నే పొందుతున్నా

అన్నదాతకే ఆకలి మిగిలింది.

ఆళ్ళ హత్యే శరణ్యం అయ్యింది....

- కె.ఎస్. గౌతమ్ కుమార్ నాయక్,

7J తరగతి

62. జీవితం



నవ్వుకు ఇచ్చే విలువ

దుఃఖానికి ఇవ్వం

డబ్బుకి ఇచ్చే విలువ

గుణానికి ఇవ్వం

అబద్దానికి ఉండే విలువ నిజానికి ఇవ్వం

ఇష్టం ఉన్నచోటే కష్టం ఉంటుంది

కష్టం ఉన్న చోట బాధ ఉంటుంది

రెండు అర్థం చేసుకున్న చోట

మనిషి పట్ల ప్రేమ ఉంటుంది

వీటన్నిటిని అర్థం చేసుకునే

మంచి మనసుంటే జీవితం అద్భుతంగా ఉంటుంది

మంచి మనిషిని దూరం చేసుకుంటే

ముంచే వారు దగ్గరవుతారు

- పి హేమశ్రీ, 7j తరగతి

63. నాన్న



అమ్మ జీవం ఇస్తే

నాన్న జీవితాన్ని ఇచ్చాడు

ఎప్పుడూ నన్ను వెన్నంటి ఉండే నీడ

నాన్నంటే కేవలం బంధం కాదు

అది నా బలం నా ధైర్యం

తనకు నేనంటే చాలా ఇష్టం

తను నా చేతిని పట్టుకుంటే చాలు

ఎవరి కాళ్లు పట్టుకునే పరిస్థితి రానీయడు

తను నన్ను తల్లిలా చూసుకుంటాడు

నేను తనని కొడుకులా చూసుకుంటాను

అమ్మ అనే పిలుపు

ఎవరినైనా పిలవచ్చు

కానీ నాన్న అనే పిలుపు

ఒక్కరికే సొంతం అవుతుంది

అందుకే నాన్నంటే నాకెంతో ఇష్టం

\- బి. లక్ష్మీ చైత్ర,6B తరగతి

64. నేను నా ప్రపంచం



తెల్లవారు జామున పక్షుల అరుపులు

తూర్పున మెరిసే సూర్య కిరణాలు

చల్లగా వీచే గాలులు

మెల్లగా మనసును హత్తుకుంటూ ఉంటే

మనసు ఉల్లాసంగా తేలిపోతుంది

బడికి వెళ్ళేటప్పుడు

స్నేహితుల కేకలు

అందరం కలిసి చెప్పుకునే కబుర్లు

గురువులు చెప్పే పాఠాలు

మధ్యలో చెప్పే కథలు

అది ఒక వింతైన అనుభూతిని ఇస్తుంది

ఇంటికి రాగానే అమ్మ పెట్టే భోజనం

స్నేహితులతో ఆడుకునే ఆటలు

ఆకాశంలో నక్షత్రాల అందాలు

అమ్మ చెప్పే చిన్న చిన్న నీతి కథలు

నాన్న చూపించే ప్రేమ, ఆప్యాయతలు

రోజు ఇలాగే ఆనందంగా గడిచిపోతే

జీవితం ఎంత అందంగా ఉంటుందో..

- బి. సాయి సాత్విక్ రెడ్డి, 6B

65. స్ఫూర్తి



పరిగెడుతూ పడిపోతే
పడిపోయానని ఆగిపోకు
కష్టమైనా, దుఃఖమైనా
మరోసారి ప్రయత్నించి చూడు
అనుకున్న పనిని పూర్తి చేసి చూడు
ఆగిపోతే మొదటి దగ్గరే ఉంటావు
నీ ప్రయత్నానికి విలువ ఉండదు
ఎంత కష్టమైనా ప్రయత్నం మానకు
ఓడిన వాడిని చూసి గేలి చేయకు
అది నీ ఓటమికి కారణం కాగలదు
చేయూతనిచ్చి చూడు
చరిత్రలో నిలిచిపోతావు

- ఎం. హేమచంద్ర, 6B తరగతి

66. స్నేహం విలువ

స్నేహం వెలకట్టలేని ఆభరణం

మనసు లోతులలో నిలిచే సుగంధం

మిఠాయి లాంటి మంచి మాటలు

చేయూతనిచ్చే చేతుల

దూరం ఎంతైనా

మనసులు ఒకటే

మరచిపోలేని జ్ఞాపకం

స్నేహం ఒక చక్కని బంధం

మన జీవితంలో ప్రతి ఒక్కరి ప్రయాణం

మంచి జీవితాన్ని ఇచ్చే వాక్యం

స్నేహమే సర్వం

స్నేహమే సత్యం

- రోషన్, 6B తరగతి

67. కుటుంబం



కుటుంబం నా సర్వస్వం

ప్రేమతో నిండిన వరం

అమ్మ నవ్వులో స్వర్గం

నాన్న గుండెలో బలం

అన్నాచెల్లెళ్ల ధైర్యం

ఆ కుటుంబమే నా జీవితం

కుటుంబమే నా సంతోషం

కుటుంబమే నా సర్వస్వం

నన్ను కాపాడే దైవం

- జి. హన్స్విక, 6i తరగతి

6౮. తాతయ్య నాయనమ్మ



తాతయ్య నాన్నమ్మ

నన్ను ప్రేమగా చూసుకుంటారు

నాకు ఎన్నో కథలు చెప్తారు

నన్ను బాగా నవ్విస్తారు

తాతయ్య నాయనమ్మలే నాకు బలం

నా స్నేహితులు

నన్ను ఎప్పుడూ సంతోషంగా ఉంచుతారు

నన్ను ప్రేమిస్తారు

తాతయ్యని మించిన దేవుడు

నాయనమ్మ మించిన దేవత

ఈ భూమి మీద లేరు

\- జి. చైత్ర,6b తరగతి

69. అమ్మ



అ_ అనురాగం

మ - మమకారం

రెండిటి కలబోతే అమ్మ

అమ్మ నాలోని భావం,

నా హృదయంలోని ప్రేమ

నా జీవితానికి వెలుగు

నా బాల్యం, నా స్నేహితుడు

నా మార్గదర్శి, నా ఆరాధ్య దైవం

నా ఊపిరి, నా ప్రతి అడుగు

అమ్మ నా ప్రేమ, నా ఆశ

నా ఆధారం, నా ప్రపంచం

నా ఆనందం అమ్మ

సహనానికి మరో రూపం

ఆమెతో అనుబంధం అది తీరని రుణం

అందుకే అమ్మకు నా పాదాభివందనం

- ఎం. లక్ష్మి శీర్షిక, 6i తరగతి

-

70. జీవన విధానం



వికసించే పువ్వు

సుగంధపు వాసనను వెదజల్లుతుంది

పుష్పించిన పువ్వు

రేపటికి వాడుతుంది

జన్మించిన మనిషి

జీవితంలో ఎదగాలి

ఒదిగి జీవించినప్పుడే

అతని జీవితానికి అర్థం పరమార్థం

పుట్టిన మనిషి మరణిస్తాడు

అది తెలుసుకొని జీవిస్తే జీవితం ధన్యం

అహంకారంతో విర్రవీగితే పతనం తథ్యం

- కె.చరణ్ ప్రసాద్, 6B తరగతి

71. అమ్మ ప్రేమ



అమ్మ ప్రేమకు ఎవరైన కరిగిపోవాల్సిందే

ఎంతో బాధ్యతగా పెంచి

ప్రయోజకులను చేసి

మంచి మార్గాన్ని బోధించి

చెడు విషయాలలో శాసించి

ఎన్నో నీతికథలు బోధించి

నా జీవితాన్ని దేశ ప్రయోజనం కోసం

రూపొందించిన దేవత అమ్మ

- టి. నీరజ్,6b తరగతి

72. అమ్మ



నీ తీపి మాటలు నాకు దేవుడితో సమానం

నా ప్రతి విషయంలో నువ్వు చేసే సహాయం

నాకు ఆ దేవుడిచ్చిన వరం

అమ్మంటే నాకెంతో గౌరవం

అమ్మంటే నాకెంతో గౌరవం

ప్రేమతో గోరుముద్దలు పెట్టడం

కోపం వస్తే మొట్టికాయలు వేయడం

అంతా నా భవిష్యత్తు కోసమే కదా

అందుకే అమ్మంటే నాకెంతో ఇష్టం

- బి. రవిచంద్రిక, 6B తరగతి

73. గురువు గొప్పతనం



అక్షరాలు దిద్దించారు

నా జీవితాన్ని మలుపు తిప్పారు

కోపగించుకున్నప్పుడు బాధపడ్డాను

నా భవిష్యత్తు కోసమని తెలుసుకున్నాను

మీరు వేసే దెబ్బలు

భవిష్యత్తు సవాళ్లు ఎదుర్కోవడానికి

సిద్ధం చేస్తున్నారని తెలుసుకున్నాను

ప్రశ్నలు అడిగినప్పుడు

ప్రపంచాన్ని పరిచయం చేస్తున్నారని గ్రహించాను

మీరు పెట్టే పరీక్ష

నా ఆత్మ విశ్వాసానికి పరీక్ష

మీరు ఇచ్చే మార్కులు

నా సామర్థ్యానికి కొలమానాలు

అందుకే మీ అనురాగానికి

మేమంతా పాత్రులం

\- ఎం.రాయ్ సిద్దార్థ్ రెడ్డి,7j తరగతి

74. స్నేహం



స్నేహం ఒక అద్భుతమైన బంధం
ప్రేమ, ఆప్యాయత, విశ్వాసం
కలగలిసిన బంధం
స్నేహం ఒక పూల తోట
స్నేహం అంటే ఒక గొప్ప గుణం
స్నేహమంటే ఒక గొప్ప అమృత బిందువు
స్నేహం ఒక గొప్ప నక్షత్రం
అందులో మనం చూసిన కలలు
స్నేహం మనల్ని వెలుగులో నడిపిస్తాయి
మన జీవితాన్ని బంధంగా మారుస్తుంది
స్నేహం ఒక అమృతం
దానిలో మన పంచుకున్న జ్ఞాపకాలు అనేకం
స్నేహం అంటే ఒక స్వర్గం
స్నేహం రెండు హృదయాలు కలిపే సేతువు

- కె. చరిష్మా, 6i తరగతి

75. ప్రకృతి నేస్తం

మాయింటి ముంగిట..ఓ మామిడి చెట్టు

నీడలు పరిచే పచ్చని చెట్టు

నిత్య కళ్యాణపు పచ్చ తోరణాలు

పచ్చని ఆకులు, కొమ్మలు, రెమ్మలు

వసంత ఋతువులో చిగురు పూతలు

రంగురంగుల కళకళలు

ప్రకృతి మాత ముసిముసి నవ్వులు

తెలుగు వెలుగుల ఉగాది వేళలు

చిరు చేదుల వేప పూతలు

తీయ తీయని చెరకు ముక్కలు

వగరు పులుపుల మామిడి ముక్కల

అమ్మమ్మలు, నానమ్మలు

నూరి నూరి నోరూరించే

ఉగాది పచ్చళ్ళు

కష్ట సుఖాల కలపోతలు

మానవ జీవిత సత్యమిది

ఇన్నిటినిచ్చే పచ్చని చెట్టు

అదే కదా మన ప్రకృతి నేస్తం !

- కె. హర్షిత సాయి, 6i తరగతి

76. గురుదేవోభవ



అక్షరాలు దిద్దించారు

నా జీవితాన్ని వెలిగించారు

నా సామర్థ్యాలను పెంచారు

జ్ఞానాన్ని ప్రసాదించారు

మంచి భవిష్యత్తును చూపించారు

మంచి మార్గం నిర్దేశించారు

గురువు లేని విద్య

సంపూర్ణం కాదెప్పుడు

నాలోని అంధకారాన్ని తొలగించారు

నన్ను మనిషిగా నిలబెట్టారు

అందుకే గురుదేవోభవ

- ఎం. వినీల, 7J తరగతి

77. భారత మాత



భారతమాత పిలిచెను,

వీర సుతులారా లేవండి

త్యాగధీరుల మార్గంలో

ధైర్య దీపాలై వెలగండి!!

నాదేశం నాగర్వం

నా భారతం నా సర్వం

పవిత్రమైన మట్టిలో పుట్టి

పుణ్య గాలిని పీల్చితివి

రక్తంతో రాసిన చరిత్ర

స్వేచ్ఛకు సాక్ష్యమై నిలిచెను

త్యాగమూర్తుల తపస్సుతో

ఎగిసిన త్రివర్ణ పతాకము

వీరుల రక్తం చిందిన నేల

స్వాతంత్ర్య గాథల వెలుగు

భిన్నత్వంలో ఏకత్వమే

భారతమాత మహిమ

హిమాలయ శిఖరాలు గంభీరత

గంగమ్మ తల్లి పవిత్రత

జాతి మత భేదములు మరిచి

సోదర భావంతో జీవిద్దాం

జ్ఞానం శ్రమ, సేవలతో,

దేశ కీర్తి పెంచుదాం

భారతమాత ఆశీస్సులతో

విజయ శిఖరాలు చేరుదాం

- ఎస్. రిషిత,8H తరగతి

78.రైతు నేస్తం



నేలతల్లిని ముద్దాడి

దుక్కి దున్ని, నీరు పోసి, నారు పోసి

తన శ్రమను ధార పోసి

ఆకలి తీరుస్తున్న రైతన్న

నీకు వందనం అభివందనం

రైతులు పడని కష్టం లేదు

రైతులు చూడని నష్టం లేదు

నేలను నాశనం చేసేవాడు

నింగికి ఎదుగుతున్నాడు

మట్టిని ప్రేమించేవాడు

మట్టిలో కలిసిపోతున్నాడు

క్రాప్ హాలిడే ప్రకటిస్తే

దేశం అల్ల కల్లోలం అవ్వదా?

అందుకే రైతు శ్రమను గుర్తించు

రైతులను గౌరవించు అన్నదాత సుఖీభవ

సి.హెచ్. జాహ్నవి,7J.తరగతి

79.స్నేహం



మిత్రమా నీవు నాకు స్నేహితుడవు

నీవు నాకు ప్రాణం

నీతోనే నా జీవితం

నీతోనే నా ప్రయాణం

నీవు నాకు మంచి మిత్రుడవు

నీవు నాకు బంధువు

నీతోనే నా హాస్యం

నీతోనే నా కన్నీరు

నీవు నాకు నీడవు

- వై. గీతా ఆనంది, 6I తరగతి

౭౦.ఓ మిత్రమా!



చిన్ననాటి మధుర అనుభవాలు

చెరువు గట్ల దగ్గర సవ్వడి

మామిడి చెట్ల దగ్గర మాటలు

ఆనాటి మధుర క్షణాలు

కాలంతో వేగంగా మారిన వయస్సు

దూరమైపోయిన బంధం

తిరిగి చేరేనా? కదలి వచ్చేనా ఆ క్షణాలు

మరువ లేని ఓ మధుర మిత్రమా

కలుద్దాం ఒక రోజు

\- టి. త్రివేణి, 6I తరగతి

81. అంబేద్కర్



తరతరాల బానిస సంకెళ్లు తెంచావు

జ్ఞాన జ్యోతిని వెలిగించి దారి చూపావు

కుల మతాల గోడలను బద్దలు కొట్టావు

విశ్వమంతా వ్యాపించిన నీ గౌరవం

అంబేద్కర్ ఆయన నామం

అక్షరం ఆయుధంగా

ఆత్మగౌరవం నినాదంగా

న్యాయం కోసం పోరాడిన యోధుడు

రాజ్యాంగ పీఠంపై నిలిచి

సమానత్వాన్ని బోధించి

మనిషిని మనిషిగా గౌరవించమన్నాడు

విద్య, ఆందోళన, సంఘటితం

ఆయన ఇచ్చిన అమృత వాక్యం

ఆ బాటలో నడుద్దాం..!

నవ భారతాన్ని నిర్మిద్దాం..!!

జయహో అంబేద్కరా..!!!

\- ఎన్. తంబి అక్షయ్, 6 I తరగతి

82. కుటుంబం



అమ్మ నవ్వులో ఆనందం ఉంటుంది
నాన్న మాటలో మార్గదర్శనం ఉంటుంది
అక్క చెల్లెమ్మల స్నేహంలో మాధుర్యం ఉంది
అన్న తమ్ముళ్ల బంధంలో భరోసా ఉంటుంది
కష్టాల్లో చేయూతనిచ్చే అండ
సంతోషాల్లో పంచుకునే కలివిడి
జీవితానికి నిజమైన బలం కుటుంబం
అందరి కలలని తీర్చే ఓ తండ్రి
ఆప్యాయతతో నిండిన ఓ తల్లి
ఎంత దూరం వెళ్ళినా మనసు చేరేది
మన కుటుంబమే
శాశ్వత స్నేహం నిలిపేది మన కుటుంబమే

- మోహిత్ రాజాదిత్య, 6 I తరగతి

౮౩.అమ్మ మనసు



అమ్మంటే అందరికీ ప్రేమ

పిల్లలను బాధపడనివ్వదు

సంతోషాన్ని కలిగిస్తుంది

అమ్మతో ఉంటే స్వర్గం

తను ఎన్నో బాధలను భరిస్తుంది

చిరునవ్వే పిల్లల సంతోషాన్ని నిలుపుతుంది

పిల్లల కోసం చేస్తుంది ఎంతో త్యాగం

అమ్మను మించిన దైవం లేదు

పిల్లలతో స్నేహంగా మెలుగుతుంది

పిల్లలకు మొదటి గురువు అవుతుంది

తప్పు చేస్తే దండిస్తుంది

మంచి పని చేస్తే ప్రేమిస్తుంది

అమ్మ చెప్పే మాటలే పిల్లలకు స్ఫూర్తిదాయకం

- షేక్ జోయా ఫరీన్, 6 I తరగతి

84.సంక్రాంతి సంబరాలు



సంక్రాంతి సంబరాలు

గోదావరి జిల్లా ఎద్దుల పందాలు

కోళ్ల పందాలు రకరకాల ఆటలు

పోటీలు మధ్య వన భోజనాలు

ఊరూరా తిరిగే గంగిరెద్దుల వాళ్ళు

చేస్తారు ఎన్నో సందళ్ళు

ఇస్తారు దానాలు చాటెడు వడ్లు

హరిదాసుల ముచ్చట్లు

సోదెమ్మల కబుర్లు

రకరకాల పిండి వంటలు

ఇంటింటా గుమగుమలు

అది చూసి మనసు నిండా

ఆనంద పరవశాలు

- డి. సుదీప్ వర్మ, 6 I తరగతి

85. కుటుంబం ఒక బంధం



నాన్న అంటే బంధం మాత్రమే కాదు
నాన్నంటే బలం
నాన్నంటే భయం మాత్రమే కాదు
నాన్న అంటే ఒక బాధ్యత
నాన్నంటే సంతోషం మాత్రమే కాదు
నాన్న అంటే సర్వస్వం
అమ్మ నన్ను ఎప్పుడూ వెంటాడే నా నీడ
అమ్మ అనే పిలుపు కష్టాల్లో ధైర్యాన్నిస్తుంది
ఎంతమంది దేవతలు ఉన్నా
కంటికి కనిపించే దేవత అమ్మ
సృష్టిలో తీయని బంధం అమ్మ
అక్కచెల్లెళ్ల బంధాన్ని మించిన బంధం అమ్మ
నాకు మంచి విలువలు నేర్పుతుంది
నాకు అన్ని పనుల్లో తోడుగా ఉంటుంది
పెద్ద కుటుంబం ఉండటం కన్నా
ప్రేమగా చూసుకునే చిన్న కుటుంబం మిన్న

- ఎం. జాహ్నవి, 6 I తరగతి

86.భగత్ సింగ్



దేశం కోసం జీవించాడు

ధైర్యంగా నిలిచాడు

అందరికీ ఆదర్శమయ్యాడు

అన్యాయాన్ని ఎదిరించాడు

సత్యం కోసం పోరాడాడు

యువతకు దీపమయ్యాడు

ఇంక్విలాబ్ నినాదం చేశాడు

భయం లేక ముందుకు వెళ్లాడు

స్వేచ్ఛ కోసం పరితపించాడు

చిన్న వయసులోనే త్యాగం చేశాడు

దేశానికి గౌరవం తెచ్చాడు

భగత్ సింగ్ అమరుడయ్యాడు

- ఎం. జయత్రన్ రామ్, 6I తరగతి

87.మనిషి ప్రభావాలు



మనిషిలో

ప్రతి అవయవానికి

పలానా పేరునట్టే

ఆ మనిషి యొక్క ఆలోచనకి

ఉన్న మరో పేరు మనసు

నోటికి చాలా ఇష్టమైన

పిలుపు పెదవులు

పదేపదే పిలిచే పలుకు

అమ్మ..!

- యు. నుషాంత్, 6l తరగతి

౩౩. సందిగ్ధత

అలసట ఉంది కానీ ఆడాలని ఉంది
కానీ బడిలో వచ్చిన హోంవర్క్ రాయాలి
ఓ పక్క స్నేహితుడు పిలుస్తున్నారు
క్రికెట్ ఆడదాం అంటున్నారు
అమ్మ హోమ్ వర్క్ రాసి వెళ్ళమంటుంది
మళ్ళీ వచ్చిన తర్వాత అయినా రాయిస్తారు
రాయనంటూ ఏడుస్తాను
బడికి వెళితే టీచర్ కొడతారు
అప్పుడు నీకే బాధ
అని అమ్మ హెచ్చరిస్తుంది
అక్క దగ్గరికి వెళ్తే నేను రాయలేనని అంటుంది
రేపు నాకు పరీక్ష అంటుంది
ఏం చేయాలో తెలుసుకోలేని
సందిగ్ధత నాలో ఉంది

- ఎం. హర్ష వర్ధన్, 6B తరగతి

౮౨. స్నేహ బంధం



వేదాలు తెలుపని సత్యం

శాస్త్రాలు పలకని ఆచారం

కాలం చూడని కావ్యం

గ్రహాలు తిరగని గమ్యం

పండితులు చదవని శాస్త్రం

కవులు రాయలేని గ్రంథం

మనసెరిగిన బంధం

కులమతాలు చూడని తత్వం

అదే స్నేహబంధం

- సి.హెచ్. తరణి సాయి, 7I తరగతి

౧౦. చిన్న కానుక



అమ్మ నాన్నలు కనిపించే దైవాలు
ఎన్నో శ్రమలు భరించి
కష్ట నష్టాలు ఎదుర్కొని
మనల్ని ప్రయోజనం చేస్తారు
జీవితంలో ఎదిగిన తర్వాత
వాళ్ళని కష్టాలకు వదిలేయకుండా
వృద్ధాశ్రమాల్లో చేర్చకుండా
వారి క్షేమం గురించి తెలుసుకోకుండా
ఉండటం ఎంత దారుణం
అందుకే బాగా చదువుకొని
గొప్ప స్థాయికి వెళ్లి
వారి పాదాల దగ్గర జీవితాన్ని గడపడం
వారికి ఇచ్చే చిన్న కానుక
తల్లిదండ్రులను గౌరవించండి
వృద్ధాశ్రమంలో వదిలేయకండి
వారిని మనసుకు బాధకు గురి చేయకండి
వాళ్లకు నచ్చిన పనులు చేయండి
వారికి ఆనందాన్ని ఇవ్వండి

\- బి. సృజన్, 6k తరగతి

౨1. స్నేహం



చిన్ననాటి చిట్టి చేతులు

చేతిలో చేయి వేసి చేసిన స్నేహం

నిలవాలి కలకాలం

కాలం కరిగినా మనసు చెదిరినా

నేస్తమా..! నీ స్నేహం చెదరిపోదు

నీవు నా పక్కన లేకున్నా

కళ్ళు మూసుకుంటే చాలు

నిన్ను తలచిన క్షణం చాలు

నువ్వు నా పక్కన ఉన్నట్లే

నా భుజంపై నీ చెయ్యి ఉన్నట్లే అనుభూతి

కష్టం వచ్చినా.. కన్నీళ్లు కార్చిన ..

నేనున్నానంటూ నా చేయి పట్టుకుంటావు

రక్త బంధం లేకపోయినా

అనురాగం అల్లుకున్న మన స్నేహం

నిలవాలి కలకాలం

- టి. వర్షి, 6k తరగతి

౹2. నాన్న



నా కోసం ఏదైనా చేస్తాడు
అడిగింది కాదనకుండా ఇస్తాడు
నాకోసం ఎంతో కష్టపడతాడు
నా పాలిట కల్ప వృక్షం లాంటివాడు
నన్ను ప్రేమగా పిలుస్తాడు
మంచి చెడు నేర్పిస్తాడు
నాకు కొండంత ధైర్యం ఇస్తాడు
నా గురువు లాంటివాడు

- టి. విష్ణు వర్ధన్ రెడ్డి, 6k తరగతి

౧౩. అమ్మమ్మ



నా పైన ప్రేమ చూపించే వారిలో

అమ్మమ్మ మొదటి మనిషి

చాలా మంచి గుణం కలది

ఏదైనా సరే కాదనకుండా ఇస్తుంది

నాకు ఇష్టమైనవన్నీ చేసిపెడుతుంది

ఎంతో ప్రేమగా చూస్తుంది

గోరు ముద్దలు కలిపి పెడుతుంది

అమ్మను మించిన ప్రేమ చూపిస్తుంది

అందుకే అమ్మమ్మ అంటే ఇష్టం

- టి. విష్ణు వర్ధన్ రెడ్డి,6k తరగతి

౯4. చదువు



మనిషికి చాలా కావలసింది

చదువు కుంటే మంచి ఉద్యోగం వస్తుంది

మన కాళ్ళ మీద మనల్ని నిలబెడుతుంది

మనల్ని పోషిస్తుంది

మనకు సమాజంలో గౌరవం ఇస్తుంది

మనల్ని గొప్ప స్థాయికి చేరుస్తుంది

మనల్ని మనకు కొత్తగా చూపిస్తుంది

- టి. విష్ణు వర్ధన్ రెడ్డి, 6k తరగతి

౧౫. ఉగాది



ఉగాది ..
అంటే కొత్త సంవత్సరానికి ఆది
తెలుగు ప్రజలు మొదటి పండుగ
షడ్రుచులు కలిసిన పచ్చడి
జీవితంలో ఎదురయ్యే
మంచి చెడుల కలయిక
పొద్దున్నే చేసే పూజలు
పంచాంగ శ్రవణాలు
జీవిత గమనానికి దిక్సూచి
కొత్త క్యాలెండర్ ల కోసం వెతుకులాట
ఇంట్లో బంధువుల హంగామా
స్నేహితులతో సరదాలు
ఎల్లప్పుడు ఉండాలి భగవంతుని దీవెనలు

- వి. గురు విష్ణువర్ధన్ రెడ్డి, 6k తరగతి

౧౮. దీపావళి



రంగురంగుల దీపావళి

చెడుపై మంచి విజయానికి గుర్తు

టపాసులు కోలాహలం

పిల్లల కేరింతలు

ఇంటి నిండా పిండి వంటలు

రకరకాల దీపాలతో అలంకరణ

వీధులు నిండా బాంబుల మోత

ఆకాశంలో బాణసంచా హరివిల్లు

పిల్లలకి ఎంతో ఇష్టమైన పండుగ

దీపావళి పండుగ

- ఎస్. జోయల్ నిరీక్షణ్,6k తరగతి

౨7. అమ్మ

అమ్మంటే నాకు చాలా ఇష్టం
అమ్మ నాకు ఒక ఉపాధ్యాయురాలు
అమ్మ నాకు ఒక మంచి స్నేహితురాలు
అమ్మ ఒక విజ్ఞాన గని
నన్ను ఎంతో ప్రేమగా చూస్తుంది
ఇష్టమైన వంటలు చేసిపెడుతుంది
నాకోసం ఎంతో చేస్తుంది
పాఠశాలకు పంపిస్తుంది
బ్రహ్మదేవుని సృష్టిలో
అమ్మను మించిన అపురూపం లేనేలేదు

- కే. గాయత్రీ నందన్,6G తరగతి

౧౮. స్నేహం



స్నేహం జీవితంలో విలువైన బంధం
నిజమైన మిత్రుడు
కష్ట సమయంలో తోడుంటాడు
మన బాధలను పంచుకుంటాడు
సంతోషాలను రెట్టింపు చేస్తాడు
స్నేహం అనేది ..
ఒకరినొకరు అర్థం చేసుకోవడం
పరస్పరం సహాయం చేసుకోవడం
నమ్మకం కలిగించడం
జీవితాన్ని సంతోషమయం చేయడం
చిన్న చిన్న మాటలే
స్నేహానికి గొడ్డలి పెట్టు
ఆనంద సంతోషాలకు చేటు
స్నేహం ..
అందుకే ఒక అమూల్యమైన రత్నం
చేసుకోవాలి సద్వినియోగం
జీవితం ఉండాలి ఆనందమయం

- సౌమ్య ప్రియ, 6k తరగతి

౨౨. నాన్న



అది ఒక చక్కని బంధం

మా ఇద్దరి మధ్య ఎంతో అనుబంధం

నేనంటే తనకు ఎంతో ఇష్టం

నన్ను సంతోషంగా ఉంచటం

తనకు ఆనందం

నేను అడిగినవన్నీ కొనిపిస్తాడు

నాకు బాగోకపోతే బాధపడతాడు

నా కష్టంలో దేవుడిలా ఆదుకుంటాడు

నాకు మంచి చెడు చెప్తాడు

అందుకే నాన్నంటే నాకిష్టం

- జి. కార్తికేయ రెడ్డి, 6k తరగతి

100. వర్షం

వర్షం వల్ల ..

పంటలు బాగా పండుతాయి

జీవులకు దాహం తీరుతుంది

ప్రకృతి పచ్చగా కళకళలాడుతుంది

చక్కని చెట్లు పెరుగుతాయి

పంటలు బాగా పండుతాయి

పిల్లలకు ఎంతో ఆహ్లాదం

ఇది ఒక వైపు .. మరో వైపు ..

అదే వర్షం ఎక్కువైతే

చెట్లు కూలుతాయి

పంట నాశనం అవుతుంది

ఇల్లు కూలిపోతాయి

సముద్రం పొంగుతుంది

ప్రాణులకు అల్లకల్లోలంగా మారుతుంది

- కె. వెంకట సాయి రెడ్డి, 6k తరగతి

101. అమ్మ



అమ్మంటే నాకు చాలా ఇష్టం
నేను అడిగింది ఇస్తుంది
నాకు నచ్చినది చేసి పెడుతుంది
ఏమడిగితే అది కొనిపిస్తుంది
నాకు ఏది మంచో ఏది చెడో చెప్తుంది
చదువుకునేటప్పుడు సాయం చేస్తుంది
అమ్మ నాకు రక్షణగా ఉంటుంది

- శ్రీ మహాలక్ష్మి, 6G తరగతి

102. ప్రకృతి అందం



ప్రకృతి పిలుపులో పరిమళం పూసిన పాట
పచ్చని పర్వతాల్లో పరవశించిన మాధుర్య గీత
గాలిలో గుసగుసలాడే గులాబీ సుగంధం
నదిలో నవ్వులు పూయించే నీలి తరంగం
ఆకాశం అంచుల్లో అలరించే అస్తమయ రంగు
దట్టమైన అడవిలో అలరించే పక్షుల స్వర మాధుర్యం
మంచు చినుకుల్లో మెరిసే ఉదయ కాంతి
మట్టి వాసనలో దాగిన జీవ శాంతి
ప్రకృతి బడిలో ప్రతి క్షణం ఒక కథ
మనసు మురిపించే అందమైన భూమి

- బి. హర్ష వర్ధన్, 6k తరగతి

103. స్నేహితులు



జీవితంలో ముఖ్యమైన వారిలో
ఒకరు స్నేహితులు
కులాలతో మతాలతో సంబంధం లేక
మనసులు ఒకటై కలిసేది
స్నేహం ఒక్కటే
క్లాసులో చెప్పుకున్న కబుర్లు
లంచ్ టైంలో పంచుకున్న కూరలు
సెలవుల్లో ఆడుకున్న ఆటలు
మనసులో శాశ్వతంగా నిలిచిపోతాయి

- సి.హెచ్. షర్లీ,6K తరగతి

104. ఝాన్సీ రాణి



భారతీయ వీరనారి

బ్రిటిష్ సామ్రాజ్యాన్ని వణికించిన స్త్రీ మూర్తి

అసలు పేరు మణి కర్ణిక

ముద్దు పేరు ఝాన్సీ రాణి

గ్వాలియర్ కోట ఆమె జ్ఞాపకం

చిరస్మరణీయం ఆమె పోరాటం

- బి. సాత్విక, 6K తరగతి

105. పునాది



నాన్న కుటుంబానికి ఒక బలమైన పునాది
అతడే అందరికీ ధైర్యం
కుటుంబం కోసం కష్టపడి పని చేసే కష్టజీవి
పిల్లల భవిష్యతు కోసం
తన కోరికలను త్యాగం చేసే త్యాగ జీవి
నాన్నలోని ప్రేమానురాగాలు
బాధ్యతతో కూడుకున్న బంధం
తప్పు చేసినప్పుడు మందలించి
ఎప్పుడూ వెన్నుదన్నుగా ఉంటారు
కష్టాల్లో ఉన్నప్పుడు
మనకు ఆత్మస్థైర్యాన్ని ఇస్తారు
నాన్న ప్రేమ బయటకు కనిపంచకపోయినా
లోలోపల ఎంతో ప్రేమిస్తారు
నాకు ప్రపంచంలో అత్యంత ఇష్టమైన వ్యక్తి నాన్న
నా జీవితంలో ఎంతో ముఖ్యమైన వ్యక్తి

- ఆర్. ఎస్. అభిషేక్ నాయక్, 6k తరగతి

106. పచ్చని పల్లెటూరు



పచ్చని పొలాలు.. పారాడే సెలయేళ్లు
పల్లెటూరి ప్రకృతి.. పరమాద్భుత దృశ్యాలు!
ఉదయమే లేచి.. సూర్యుణ్ణి పలకరించి
పక్షుల కిలకిలలతో .. రోజును ఆరంభించి
మట్టి వాసనతో.. మనసును పులకింపజేసి
పచ్చని చేలతో.. కళ్ళకు కనువిందు చేసి
చెరువు గట్ల వెంబడి .. చల్లని గాలి
పల్లెటూరి వాతావరణం .. అత్యంత ప్రశాంతమైనది
పూల పరిమళాలు.. పూదోటల అందాలు
రైతు కష్టంతో.. పండే పైరు
దేవుడిచ్చిన వరం
నిత్యం పచ్చదనంతో .. నిండిన హరితవనం !

- ఆర్. ఎస్. అభిషేక్ నాయక్, 6k తరగతి

107. దసరా పండుగ



అమ్మవారి అలంకారాలతో
బొమ్మల కొలువులతో
చిన్నారుల ఆటలతో
బతుకమ్మ పాటలతో
సరదాలే తెచ్చింది దసరా
ఆనందాలే నింపింది
దసరా వేషాలతో
శమీ ఆకుల అర్చనలతో
ఆయుధ పూజలతో
దేవతల విజయ గాథలతో
సరదాలే తెచ్చింది దసరా
ఆనందాలే నింపించి దసరా!
కొత్త అల్లుళ్ళు రాకతో
కమ్మనైన పంటలతో
విందు వినోదాలతో
ఆలయాల సందర్శనలతో
దసరా ఆనందాలే నింపింది

కొత్త సినిమాల హడావుడితో

పాత స్నేహితుల కలయికతో

జాతర, తిరునాళ్ళ సందడితో

అన్నింట్లో విజయం కలగాలని

దసరా ఆనందాలే నింపింది

- అమృత, 6 k తరగతి

108. అమ్మ



చిన్నప్పుడు నా చిలిపి అల్లరి పనులకు
అమ్మ తిడుతుంటే వెనుక దాక్కునే దానిని
నా ఏడుపును ఆపడానికి నువ్వు పడే బాధ
తలుచుకుంటేనే ఆశ్చర్యమేస్తుంది
నా చిన్న ప్రపంచానికి నువ్వే నాకు పెద్ద ధైర్యం
ఒక స్నేహితురాలిగా, తల్లిలా నా కష్టాలను వింటావు
తప్పులను సరిదిద్దుతావు
మనం పెరిగి పెద్దవాళ్లమైనా సరే
నా పైన ఉన్న ప్రేమ అలాగే ఉంటుంది
ఈ క్షణం దూరంగా ఉన్నా
నీ ప్రేమ ఎప్పుడూ నాకు తోడే
నీ చిరునవ్వే నాకు శ్రీరామరక్ష

- పి. గీత శ్రీ, 6K తరగతి

109. నాన్న



బిడ్డను కనేది అమ్మ అయితే
జీవితాంతం మోసేది నాన్న
నాన్న అంటే నాకు చాలా ఇష్టం
నేను అడిగినవి అన్నీ ఇవ్వక పోయినా
వాటిలో ఏవి నాకు అవసరమో
అవి ఖచ్చితంగా ఇస్తాడు
మంచి చెడులు చెప్పి
జీవితానికి మార్పు చూపేవాడు నాన్న
నా చదువు కోసం
ప్రతీ రోజు చాలా దూరం ప్రయాణిస్తున్నాడు
అందుకే మా నాన్న అంటే నాకు చాలా ఇష్టం

- కె. లక్ష్య లోహిత, 6g తరగతి

110. తొలి చినుకు



ఆకాశం నిండా నల్లని మబ్బులు
వస్తున్నాయి నా ప్రియమైన చినుకులు
తొలి చినుకు పడగానే వచ్చే మట్టి వాసన
మనసుకి ఇస్తుంది ఎంతో కొత్త ఉల్లాసం

సూర్యుడు నింగిలో ఎక్కడ దాక్కుంటాడు?
వాన పడితే మాత్రం చిటికలో మాయమవుతాడు
చిటపట చినుకులు పడితే చాలు
నా మనసు ఆనందంతో గంతులేస్తుంది
కాగితం పడవలతో ఆడుకోవాలనిపిస్తుంది

చిన్న చిన్న మొక్కలకు వాన చినుకే ప్రాణం
ప్రకృతికి తెచ్చేను కొత్త మెరుపు తీరం..
మా నానమ్మ చెప్పింది వాన దేవుడని
నేనంటాను అతడు నా ప్రాణ స్నేహితుడని!

- ఏ. సింధుజ, 6k తరగతి

111. ప్రకృతి – ఒక అద్భుతం



కిటికిలోంచి చూస్తే
కనిపించే అందమైన లోకం
నాకు ఎంతో సంతోషం
పచ్చని చెట్ల గాలి ప్రవాహం
రంగు రంగుల పూలు..
సీతాకోకచిలుకలు ఆటలు
చిన్న చిన్న పక్షులు చెప్పే తీయని మాటలు
సూర్యుడు పొద్దున్నే ఎందుకు అంత త్వరగా వస్తాడు?
అదే సూర్యుడు రాత్రంత ఎక్కడ దాక్కుంటాడు?
సందేహాలతో మనసు కలవరం
వాన చినకులు పడితే నా మనసు గంతులేస్తుంది
మట్టి వాసన నాకు కొత్త ఉత్సాహం ఇస్తుంది
ప్రకృతి బడిలో నేనొక చిన్న పాపను
ఈ లోకమంతా నా సొంతం అనుకుంటాను

- ఏ. సింధుజ, 6k తరగతి

112. సంక్రాంతి



ముంగిట రంగులు ముగ్గుల హరివిల్లు
ఇంటింటా గంగి రెద్దుల సందడి
భోగి మంటల వెచ్చని ఉదయం
భోగి పళ్ళతో పిల్లలు ఆనందం
కొత్త పంటలతో పిండి వంటలు
పొంగలి వండి సూర్యుడికిచ్చే నివేదనలు
ఆకాశం అంతా గాలిపటాలు
విస్తరి అంతా వడ్డించిన వంటలు
ఇదే సంక్రాంతి సంబరాలు

- ఐ . షణ్ముగ శ్రీ సత్య, 6 k తరగతి